తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 05 ఫిబ్రవరి 2025 | పేజీలు-20



## గొప్ప ఆర్థిక వ్యవస్థగా భారత్



# ఆక్రమణకు గురైన గుట్ట

## పనులు నిలిపివేసిన రెవెన్యూ అధికారులు.





**నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి4 (ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంకు కూతవేటు దూరంలోగల లింగంపల్లి కలాన్ గ్రామంలో సర్వే నెంబర్ 230 లో 355 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది.కాగా గత ప్రభుత్వాలు భూమి లేని నిరుపేదలకు 257 మందికి పలు విడతలుగా అసైన్డ్ భూమిని లబ్దిదారులకు పంపిణీ చేసింది.ఈ గుట్ట చుట్టూ కొంతమంది రైతులు అడుగుభాగంలో చదును చేసి చాల సంవత్సరాలుగా పంటలను సాగు చేస్తున్నారు అయితే ఇదే అదునుగా కొంతమంది రైతులు తమ ప్రక్కన గల ప్రభుత్వ భూమిని గుట్టు చప్పుడు కాకుండా ఆక్రమించుకొని గుట్టను తవ్వి వ్యవసాయ భూమిగా చదును చేస్తున్నట్టు తెలిసింది .గత కొంతకాలంగా భారీ యంత్రాలతో గుట్టను చదును చేస్తూ సాగుకు యోగ్యంగా మార్చుకుంటున్నారు.భూములు భూముల విలువ పెరుగుతుండంతో చుట్టూ ప్రక్కల రైతుల హద్దులను తొలిగిస్తు ఆక్రమణకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులు తెలియలేదు.లింగంపల్లి గ్రామంలో గతంలో పంపిణి చేసిని భూములను కొంత మంది లబ్ధిదారులు తమకు కేటాయించిన భూములను క్రయ విక్రయాలు జరిపినట్టు తెలిసింది. ప్రభుత్వ అసైన్ మెంట్ భూములను క్రయ విక్రయాలు జరుపరాదన్న నిబంధనలు ఇక్కడ తుంగలో తొక్కినట్టు తెలిసింది.దింతో సదరు వ్యక్తులు గుట్టను తోలింగించి వ్యవసాయ భూమిగా మార్చుకున్నట్టు సమాచారం. ఇకనైనా ఉన్నతాధికారులు - మిగతా2లో

# కుంట్లూరు హై స్కూల్‌లో చోరీ




## హత్య చేసిన నిందితులను అరెస్టు చేసిన

# నారాయణపేట జిల్లా పోలీసులు

### 24 గంటల్లో నిందితులను అరెస్టు చేయడం జరిగింది:డీఎస్పీ నల్లపు లింగయ్య




**నారాయణపేట జిల్లా పరిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి04:**

నారాయణపేట పట్టణంలో నిన్న (తేది:03.02.2025) నాడు బస్టాండ్ పక్కనే ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద జరిగిన హత్యకు సంబంధించిన 05గురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది.క్రైమ్ నెం. 32/2025 యూఎస్ 103 ఆర్డబ్ల్యూ బి ఎంన్ ఎస్ బి ఎన్ ఎస్ ఆఫ్ - మిగతా2లో

# హత్య చేసిన నిందితులను అరెస్టు చేసిన నారాయణపేట జిల్లా పోలీసులు

-మొదటిపేజీ తరువాయి

నారాయణపేట టౌన్ పిఎస్ నేరము జరిగిన తేది:03-02-2025 :నారాయణపేట పట్టణం లో బస్టాండ్ పక్కనే ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో,పిర్యాది వివరములు :శ్రీ.శివరాజ్ తండ్రి గజరాజ్, వయస్సు:38 సంవత్సరాలు, కులం:గుర్జర్, వృత్తి: టైల్స్ వర్క్,అర్ ఓ శీతల్‌పూర్ గ్రామం బయానా తాలూకా, భరత్‌పురా జిల్లా.రాజస్థాన్ రాష్ట్రం.ఇప్పుడు ప్లాట్ నెం 73, సాగర్ కాలనీ,యెనుగొండ,మహబూబ్‌నగర్ టౌన్ %�d% జిల్లా.మృతుని వివరములు:విక్రమ్ సింగ్ తండ్రి మహేందర్ సింగ్, వయస్సు:32 సంవత్సరాలు, కులం:గుర్జార్,వృత్తి: కూలీ (టైల్స్ వర్క్),ఆర్ ఓ మాలిపురా గ్రామం బయానా తాలూకా, భరత్‌పురా జిల్లా.రాజస్థాన్ రాష్ట్రం.

**నేరస్తుల వివరములు :**

1)మాదం బాల్‌రాజ్ స/ఓ కృష్ణయ్య, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: తొగుట, వృత్తి: పెయింటర్,

2)చింతా గోపి తండ్రి చింత జానప్ప, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: తొగుట, వృత్తి: వ్యాపారం,

3). దాసరి రాజు తండ్రి దాసరి రాములు, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: కూలీ,

4). నరేష్ కుమార్ గుర్మిట్కల్ నరేష్ తండ్రి శివయ్య, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు, వృత్తి: కూలీ,

5.) మహమ్మద్ రఫీక్ యండి.రఫీ తండ్రి మొహమ్మద్ యాసీన్, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి:కూలీ, అందరూ నారాయణపేట పట్టణానికి చెందినవారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు: ఐరన్ పైపు ప్లాస్టిక్ పైపు,కట్టెలు మరియు 5- సెల్ ఫోన్స్ .

నేరము యొక్క వివరాల ఇట్టి కేసును నారాయణపేట టౌన్ పోలీస్ వారు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో కేసు చేదించి నిందుతులను అరెస్టు చేయడం జరిగింది అని డీఎస్పీ నల్లపు లింగయ్య నారాయణపేట పోలీస్ స్టేషన్లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు.నారాయణపేట పట్టణంలో నిన్న (తేది:03.02.2025) నాడు బస్టాండ్ పక్కనే ఉన్న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద జరిగిన హత్యకు సంబంధించిన 05గురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది. రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా, బయాన తాలూకా శీతల్పుర గ్రామానికి చెందిన వ్యక్తి తాను మరియు తన యొక్క బామ్మర్ది విక్రమ్ సింగ్ మరియు తనకు తోటి అల్లుడగు కారు అను ముగ్గురు నాలుగు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కొరకు తెలంగాణకు వచ్చి మహబూబ్నగర్లో ఉండి టైల్స్ పని చేసుకుంటూ జీవించేవారు. అందులో పిర్యాది మహబూబ్ నగర్ లో వుండగా మిగతా ఇద్దరు నారాయణపేట లో వుంటున్నారు.నిన్న ఉదయం 9 గంటలకు నారాయణపేట నుంచి తమ్ముడు వరస అయిన కారు అనే వ్యక్తి ఫోన్ చేసి విక్రమ్ సింగ్ చనిపోయినాడు అని తెలిపినాడు. ఇట్టి విషయం లో మృతుడైనటువంటి విక్రమ్ సింగ్ బస్టాండ్ నుంచి వెళ్తుండగా కొంతమంది పండ్ల వ్యాపారం చేసుకునే వ్యక్తులు మాదం బాలరాజు చింత గోపి దాసరి రాజు గుర్మిత్కల్ నరేష్ ఎం.డి రఫీ అని ఈ ఐదుగురు వ్యక్తులు తన యొక్క బామ్మర్ది ని ఏదో అనుమానంతో కాలేజీ గ్రౌండ్లోకి తీసుకువెళ్లి కొట్టి చంప వేసినారు అని తెలిసినట్టు ఫిర్యాదు చేయడం జరిగింది ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు కేసు ను సిఐ శివ శంకర్ ఆధ్వర్యంలో క్రైమ్ పోలీసులు చేదించి ఈ రోజు




సత్యనరాయణ చౌరస్తా లో 5గురు నిందితులను అదుపులోకి తీసుకొన్నారు.నారాయణపేట పట్టణానికి చెందిన గోపి పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ఇట్టి గోపి వద్ద కొంతమంది పిల్లలు పని చేస్తుంటారు. గోపి తన యొక్క పండ్ల వ్యాపారం అయిపోయిన తర్వాత రాత్రి సమయంలో తన పండ్లను జూనియర్ కాలేజీ గ్రౌండ్ కి పోయే దారిలో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ గేటు సందులో రోజు పండ్లను భద్రపరుస్తాడు. అట్టి క్రమంలో కొన్నిసార్లు తన పండ్లను ఎవరో దొంగిలించినట్టుగా గమనించినాడు.అట్టి దాని గురించి అతని స్నేహితుడైన పెయింటింగ్ పనిచేసే బాలరాజు కూడా గమనించి ఇట్టి విషయాన్ని ధ్రువీకరించినాడు,తర్వాత గోపి వద్ద పనిచేసే రాజు,నరేష్ మరియు రఫీలు కలిసి ఈసారి అతను మళ్లీ దొంగతనానికి వస్తే, పట్టుకొని ఎలా అయినా కొట్టి చంపి ఎక్కడన్నా పడివేయాలి అనుకున్నారు. ఇలా చేస్తే ఎవరు కుడా మళ్ళి దొంగతనానికి రారు మరియు దొంగతనం చెయ్యాలన్నా భయపడతారు అని పథకం వేసుకున్నారు.పథకంలో భాగంగా ఎవరైనా వస్తే కొట్టడానికి అనుకూలంగా ఐరన్ రాడ్, ప్లాస్టిక్ పైపులు కొన్ని, వాటిని వీరు పండ్లు దాచే స్థలంలోనే దాచిపెట్టుకున్నారు. ఆ క్రమంలో నిన్న అనగా మూడు ఫిబ్రవరి 2025 రోజున తెల్లవారుజామున మృతుడు వీరు పళ్ళు దాచి ఉంచిన ప్రదేశం వద్ద ఉండడం గమనించిన బాలరాజు, వెంటనే ఫోన్లో రాజుకు మరియు గోపికి సమాచారం అందించగా వారు నరేష్ మరియు రఫీలకు సమాచారం ఇచ్చినారు. అందరూ కలిసి అందాజా నాలుగు గంటల సమయంలో వీరు పండ్లు దాచే ప్రదేశం వద్దకు చేరుకొని మృతున్ని అందరూ కలిసి కొట్టగా మృతుడు అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు, తర్వాత మళ్లీ ఎక్కడ లేస్తాడు అని అతన్ని అక్కడే ఉన్న కిరాణా షాప్ ముందు పడుకోబెట్టినారు.ఉదయం వరకు మృతుడు లేవకపోవడంతో అతని చనిపోయినట్లుగా భావించి ముందే వేసుకున్న పథకం ప్రకారం గోపి ఒక ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తాగి పడి ఉన్నాడు అని చేర్పించినాడు.కానీ అతను అప్పటికే చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధరించంతో భయపడిన గోపి మరియు మిగతా నలుగురు అక్కడి నుంచి పారి పోయినారు.కేసు అయినది అని విషయం తెలిసి ఈరోజు నారాయణపేట పట్టణంలో సత్యనారాయణ చౌరస్తా ఉండగా పై ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడమైనది.వారి వద్ద నుండి మృతుని చంపడానికి ఉపయోగించిన ఐరన్ పైపు ప్లాస్టిక్ పైపు మరియు కట్టెలను,వారి వద్ద నుండి నేరం చేసేటప్పుడు వారు మాట్లాడిన 5 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది అని డీఎస్పీ తెలిపారు.కేసు చేదించిన అధికారులు, సిబంది సిఐ శివ శంకర్,ఎస్ఐ వెంకటేశ్వర్లు,పిసి లు రాములు,లింగమూర్తి,ఆంజనేయులు లను డి.ఎస్.పి అభినందించినారు.

## కేసీఆర్ కుటుంబానికి మోడీ సంతాపం

**హైదరాబాద్ :** మాజీ మంత్రి కేసీఆర్ కు.. ప్రధానీ మోదీ లేఖ రాశారు. గత కొద్ది రోజుల క్రితం కేసీఆర్ సోదరి మృతిచెందడంపై ఆయన సంతాపాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే దీనిపై ప్రధాని మోదీ సంతాపాన్ని లేఖ ద్వారా తెలియజేశారు. కాగా కేసీఆర్ సోదరీ సకలమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంగతి తెలిసిందే. మాజీ సీఎంకు మొత్తం ఎనిమిది మంది సోదరీమణులు ఉండగా.. వారిలో సకలమ్మ ఐదవ సోదరి. ప్రతి రాఖీ పండుగ నాడు తన సోదరి చేతికి రాఖీ కట్టేదని గుర్తు చేసుకున్నారు.సోదరి మరణాన్ని చింతిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు, మీకు సానుభూతి తెలుపుతున్నానని పీఎం మోదీ కేసీఆర్‌కు లేఖలో వివరించారు. సోదరి జ్ఞాపకాలు మీ నుంచి ఎప్పటికీ దూరం కావని అన్నారు. ఆ భాధ నుంచి త్వరగా కోలుకోవాలని, ప్రజాసేవలో నిమగ్నమవ్వాలని మోదీ లేఖలో ఆకాంక్షించారు. ప్రధానీ మోదీ లేఖ రాసిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ తమ ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.

## ఆక్రమణకు గురైన గుట్ట ....

-మొదటిపేజీ తరువాయి

కబ్జాలకు పాల్పడుతున్న కబ్జారాయులపై కొరడలు ఝులిపించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు,మండల ప్రజలు కోరుతున్నారు.

**అక్రమంగా గుట్టను చదును చేస్తున్న పనులను నిలిపి వేశాం.**
**-తహసీల్దార్ శ్రీనివాసరావు**



లింగంపల్లి గ్రామంలో గుట్ట కబ్జాకు గురైందని వాస్తవమేనని సర్వే నెంబర్ 230 లో గల అస్సైన్డ్ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా యంత్రాల ద్వారా జరుగుతున్న పనులను గత 15 రోజుల క్రితం నిలిపి వేసినట్టు తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములను క్రయవిక్రయాలు జరుపరాదన్న నిబంధనలు ఉన్నాయని తెలిపారు. కాగా గతంలో ప్రభుత్వం భూపంపిణీ చేసిన సంబంధిత పత్రాలను లబ్ధిదారులు తహశీల్ధార్ కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించామని తెలిపారు.అయినా ఇప్పటికి లబ్ధిదారులు తమకు ఎటువంటి పత్రాలను సమర్పించలేదని దీనిపై పూర్తి విచారణ జరుగుతుందని తెలిపారు.

## సంక్లిష్టమైన కేసుల దర్యాప్తులో రాచకొండ ఐటీ సెల్ ముఖ్యపాత్ర

**సీపీ సుధీర్ బాబు**

**కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణలో ఐటీ సెల్ పాత్ర అభినందనీయం**

**హైదరాబాద్ :** రాచకొండ కమిషనరేట్ ఐటి సెల్ విభాగ అధికారులు మరియు సిబ్బందితో మంగళవారం కమిషనర్శ్రీ సుధీర్ బాబు, ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటీ సెల్ యొక్క సోషల్ మీడియా, సిసిటిఎన్ఎస్, కోర్ టీమ్, సిఇఐఆర్, ప్రజావాణి ఫిర్యాదుల వంటి పలు విభాగాల పనితీరును, ఫలితాల ప్రగతిని కూలంకషంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో నమోదైన పలు ప్రాధాన్యమైన మరియు సంక్లిష్టమైన కేసుల దర్యాప్తులో రాచకొండ ఐటీ సెల్ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని అభినందించారు. హత్య కేసులు, ప్రాపర్టీ నేరాలు, చైన్ స్నాచింగ్, వాహన దొంగతనాలు, మొబైల్ దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల వంటి పలు సంక్లిష్టమైన కేసులను త్వరితగతిన చేదించడంలో సాంకేతికపరమైన తోడ్పాటు అందిస్తూ ఐటీ సెల్ బృందం కృషి చేస్తోందని కమిషనర్ ప్రశంసించారు. రాచకొండ ఐటీ సెల్ యె?క్క సమర్థవంతమైన పనితీరు ద్వారా ఎన్నో సంక్లిష్టమైన నేరాల్లో సాంకేతికపరమైన సాక్ష్యాల సేకరణ ద్వారా అసలైన నిందితులను వీలైనంత తక్కువ సమయంలోనే పట్టుకోవడం సాధ్యమైందని, నేరస్తులకు ఖచ్చితమైన, కఠినమైన శిక్షలు పడడం జరుగుతోందని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, స్త్రీలు మరియు పిల్లల అపహరణ వంటి ఎన్నో కేసులలో బలమైన సాక్ష్యాధారాలను ప్రతీ ఏరియాలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు అందిస్తున్నాయని సీపీ ప్రశంసించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, ఇప్పటికే అమర్చిన కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. నేరుగా పోలీస్ స్టేషన్కు రాలేని మరియు అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్న బాధితులు ఉపయోగించుకునే సోషల్ మీడియా విభాగం మరింత వేగంగా స్పందించాలని సూచించారు. నేర శాతాన్ని తగ్గించడానికి రాచకొండ పోలీసులు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను సామాజిక మాధ్యమాల్లో మరింతగా ప్రచారం చేయాలని, కళాశాలల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు తగ్గేలా ఎప్పటికప్పుడు వారితో సమన్వయం చేస్తూ పని చేయాలని, కేసుల దర్యాప్తులో వారికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందించాలని సూచించారు.

# ప్రథమ వర్ధంతి



ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి

కురుమేడు గొల్లపల్లి గ్రామంలో దిండి యాదవ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ వారి కుటుంబానికి మానసిక ధైర్యాన్నివ్వాలని ఆ భగవంతుని కోరుతూ వారి కుమారులు దిండి చంద్ర ప్రకాశ్ రెడ్డి దిండి శ్రీనాథ్ రెడ్డి స్నేహితులు వెంకట్ చారి శ్రీకాంత్ రెడ్డి రామకృష్ణ గౌడ్ పల్లెలు నరసింహారెడ్డి పల్లెల శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో అభిమానులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ష్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో ఎమ్ఎస్‌కే హెల్త్ టెక్నాలజీ సేవలు




ముషీరాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :

భారత్‌లో ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్‌కేర్‌లో విప్లవాత్మకంగా మార్చడంలో భాగంగా ఎన్ష్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో డేటా-ఆధారిత మస్క్యులోస్కెలెటల్(ఎమ్ఎస్‌కే) హెల్త్ టెక్నాలజీని తమ సేవలతో అనుసంధానం చేయనున్నట్లు ఎన్ష్యూర్ హెల్తీ స్పైన్ సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రయత్నంలో భాగంగా ప్రతిష్టాత్మక నార్డిక్ హెల్త్ ఫిన్‌లాండ్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుని ఎమ్ఎస్‌కే హెల్త్ టెక్నాలజీ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెన్నెముక, భుజం, తుంటి, మోకాలి ఆరోగ్యం కోసం అత్యాధునిక బయోమెకానికల్ ఆప్టిమైజ్ వ్యాయామ చికిత్స పరికరాలు హైదరాబాద్‌లోని కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీ.ఎస్.ఎస్.హెచ్)లో అందుబాటులో ఉంటాయన్నారు. ఇది సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాబోయే మొట్ట మొదటి స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అని తెలిపారు. అత్యాధునిక వెన్నెముక, క్రీడా ఆరోగ్య సంరక్షణకు కేంద్రంగా హైదరాబాద్ స్థానాన్ని మరింత పెంచడానికి సిద్ధంగా ఉందన్నారు.

# కుంట్లూరు హై స్కూల్ లో చోరీ






**-తాళాలు పగలగొట్టి టీవీ బ్యాటరీలు ఎత్తుకెళ్లిన దుండగులు**

**-నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు**

అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి )

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు హై స్కూల్ లో సుమారు 90 వేల రూపాయల విలువైన టీవీ బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. మన ఊరు మనబడి పథకం కింద ప్రభుత్వం కుంట్లూరు హైస్కూల్ కు విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన నిర్వహించేందుకు పదవ తరగతి గదిలో టీవీ(ఐ.ఎఫ్.పి) ప్యానల్ ని ఏర్పాటు చేయడం జరిగింది.విద్యుత్ సౌకర్యం లేకపోయినా విద్యార్థుల విద్యా బోధనకు ఆటంకం లేకుండా ఉండేందుకు సుమారు 90 వేల రూపాయల విలువైన బ్యాటరీలను టీవీకి అమరిచ్చారు.దీంతో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ టీవీ ద్వారా డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 2న ఆదివారం సెలవు రోజు కావడం మరుసటి రోజు వసంత పంచమి రావడంతో హై స్కూల్ కు వరుసగా రెండు రోజులు సెలవులు ప్రకటించారు.దీనిని అదనుగా భావించిన గుర్తు తెలియని దుండగులు పదవ తరగతి తలుపులకు వేసిన తాళాన్ని పగలగొట్టి ఆరు బ్యాటరీలను ఎత్తుకొని వెళ్లారు. మంగళవారం తిరిగి పాఠశాల ప్రారంభం కావడంతో స్కూల్ సిబ్బంది చోరీ జరిగిన విషయాన్ని గమనించి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇదే విషయాన్ని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి, అబ్దుల్లాపూర్మెట్ ఎంఈఓ కు ఫిర్యాదు చేయడం జరిగిందని,టీవీ బ్యాటరీలు చోరీకి గురి కావడంతో రేపటి నుండి పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ తరగతులు ఎలా నిర్వహించాలో తెలియడం లేదని హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. కుంట్లూర్ హై స్కూల్ కు ఈ విద్యా సంవత్సరం నూతనంగా చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, విద్యార్థుల సంఖ్యకు తగ్గ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారిందని, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండే సిబ్బంది ఎక్కువగా ఉన్న ఇతర పాఠశాలల నుండి సిబ్బందిని ఇక్కడ నియమించడంలో చొరవ చూపడం లేదని, ఈ విషయంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ బడులకు రక్షణ కరువవుతుందని అధికారుల నిర్లక్ష్యంతో ఇటీవల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వంట సామాగ్రిని తస్కరించేందుకు తలుపులు ధ్వంసం చేయడంతో పాటు కిటికీ ఊచలను వంచడం జరిగిందని, మంచినీటి ట్యాంకులకు అమర్చిన నల్లాలను, స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి రక్షణకు ఏర్పాటు చేసిన జాలీలను సైతం దుండగులు సత్కరించడం జరిగింది. ప్రభుత్వ బడుల రక్షణకు ఒక్క వాచ్ మెన్ ను ఏర్పాటు చేయలేని దుస్థితిలో విద్యాశాఖ అధికారులు ఉన్నారని, ప్రభుత్వ బడులను సమర్ధవంతంగా నిర్వహించడం చేతకాకపోతే ప్రచార ఆర్భాటాలు ఎందుకని, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని నమ్మకంతో తమ పిల్లలను బడుల్లో చేర్పిస్తే నిరాశ ఎదురవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈరోజు బ్యాటరీలు ఎత్తుకెళ్లిన దుండగులు రేపటి రోజు టీవీలను ఎత్తుకెళ్లిన విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తూనే ఉంటారా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. స్కూల్ వేళలు ముగిసిన అనంతరం కొందరు ఆకతాయిలు స్కూలు ప్రహరీ గోడ దూకి వచ్చి నానా హంగామా సృష్టిస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సెలవు దినాల్లో సాయంత్రం వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి ఆకతాయిల ఆట కట్టించాలని స్కూల్ ఉపాధ్యాయులు హయత్ నగర్ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గొప్ప ఆర్థిక వ్యవస్థగా భారత్





**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం**

**- ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం, భారీ ర్యాలీ నిర్వహణ**

చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):

రానున్న రోజుల్లో భారత్ ప్రపంచంలో గొప్ప ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే భాజపా నేత కేఎస్ రత్నం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో మంగళవారం చేవెళ్లలో ప్రధాని మోదీ చిత్రపటానికి భాజపా శ్రేణులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు చేవెళ్ల పట్టణ కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ.. దేశంలో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు పడుతున్నాయి అన్నారు. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభం నెలకొన్న భారత్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత నిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, డాక్టర్ మాల్గారి వైభవ్ రెడ్డి వెంకట్ రెడ్డి, జి కృష్ణ గౌడ్, చేగురి ప్రవీణ్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, పిసరి శ్రీకాంత్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, అభిలాష్ బాబు, బాల్ రెడ్డి, బొబ్బిలి కుమార్, అదిరే రమేష్, సమ కృష్ణ, వెంకటేష్ పాగ, బార్ల కృష్ణ, ఉమాశంకర్, కర్ణాకర్, పెద్దోళ్ల కృష్ణ, కె కృష్ణ ,టి మధుమోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్గారి భార్గవ్ రెడ్డి, మధుకర్ రెడ్డి ప్రకాష్, జయసింహా, భాస్కర్, రాజు, యాదయ్య, రుషి, కె కర్ణాకర్, అభిషేక రెడ్డి, మహేందర్, భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# టీకన్సల్ట్ ద్వారా సమగ్ర ఆరోగ్య సంరక్షణ

**-ప్రపంచ ఆరోగ్య సంస్కృతిలో కొత్త అధ్యాయం**
**-మంతెన సత్యనారాయణ రాజు ఆరోగ్య ప్రసంగం**
**-60 దేశాలకు, 13 భాషల్లో ప్రత్యక్ష ప్రసారం**




**ఘట్కేసర్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్‌లోని టీ హబ్ వేదికగా టీకన్సల్ట్ ఇంటిగ్రేటేడ్ హెల్త్ నెట్ వర్క్ సహకారంతో రెండు రోజుల పాటు జరిగిన సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో ప్రఖ్యాత వైద్య నిపుణులు, ఆరోగ్య పరిశ్రమకు చెందిన ప్రముఖులు పాల్గొని సమగ్ర వైద్య పరిష్కారాల భవిష్యత్తుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేచురోపతి నిపుణుడు మంతెన సత్యనారాయణ రాజుతో పాటు, డివిస్ లాబోరేటరీస్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ దివి మధుసూదన్ రావు, యశోధ హాస్పిటల్ డా. కీర్తి, కేర్ హాస్పిటల్ డా.నింద్రా అరుమగం, నిమ్స్ వైద్యులు డా.రమేష్ మూర్త, వెల్ నెస్ హాస్పిటల్స్ డా.జె.ఎన్ వెంకట్, కిమ్స్ హాస్పిటల్ డా.మేక ప్రత్యూష, గ్లోబల్ హాస్పిటల్ డా.నవీన్ రెడ్డి, రెయిన్ బో హాస్పిటల్ డా.పూజిత సూరపనేని, ఒమేగా హాస్పిటల్ డా రితేష్ రంజన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఆధారిత ప్రత్యక్ష అనువాదంతో మంతెన సత్యనారాయణ రాజు ప్రసంగం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆయన తెలుగులో మాట్లాడిన టీకన్సల్ట్ ఏఐ సాంకేతికత ద్వారా 60 దేశాల్లోని ప్రజలకు 13 భాషల్లో ప్రత్యక్ష అనువాదంతో అందించబడింది. ఇది సాంప్రదాయ ఆరోగ్య పరిష్కారాలను ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప అవకాశంగా మారింది. సాంప్రదాయ ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు టీకన్సల్ట్ చేసే కృషిని మంతెన అభినందించారు. నిత్య జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై ముఖ్యమైన సూచనలు చేశారు. ముఖ్యంగా టెక్నోక్రాట్లు, అస్థిర షిఫ్ట్‌ల్లో పని చేసే వారికోసం ఆయన యోగా, సమయానికి భోజనం వంటి ఆరోగ్య పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా టీ కన్సల్ట్ వ్యవస్థాపకుడు సందీప్ మక్తాలా మాట్లాడుతూ సమగ్ర వైద్య విధానాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. భారతదేశపు సంప్రదాయ వైద్య పద్ధతులను ప్రపంచ వ్యాప్తంగా ప్రోత్సహించడం ద్వారా మెడికల్ టూరిజం, దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడతాయని వివరించారు. సాంప్రదాయ వైద్య నిపుణులతో కలిసి పనిచేసేందుకు తాను దేశ వ్యాప్తంగా పర్యటిస్తానని సందీప్ మక్తాలా తెలిపారు. వ్యక్తిగతంగా వైద్య సేవలు అందించే నిపుణులు సమగ్ర ఆరోగ్య సంరక్షణ కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్కృతిలో కొత్త అధ్యాయం 63 దేశాల్లో తన ఆధిపత్యాన్ని విస్తరించుకున్న టీకన్సల్ట్ కొలబ్రేషన్ కాన్ క్లేవ్ 2025 ఆధునిక వైద్యం, సాంప్రదాయ వైద్య విధానాలను కలిపే ఒక సమగ్ర ఆరోగ్య వ్యవస్థను సృష్టించడంలో కీలక మైలురాయిగా నిలిచిందని ఆయన అన్నారు.

# పులి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి...

## అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో ఈ నెల 7న జరిగే ఎన్నికల్లో పులి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి యజమానులను కలిసి పులి గుర్తుపై ఓటు వేయాల్సిందిగా కోరారు. ఇంటి యజమానులు ప్రచారంలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పాపి రెడ్డి నగర్ కాలనీలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధ్యక్ష పదవిలో లేకపోయినా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఇంటి యజమానులు నన్ను గెలిపిస్తే పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఇంటి యజమానులకు హామీ ఇచ్చారు. కాలనీలో పారిశుద్ధ్య సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. బస్తీలో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామి రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, మాయ బాల నరసయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, తడికల రాజీ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కిరెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శ్రీ కాంత్, రాజనర్సింహ రెడ్డి, శరత్ రెడ్డి, వీరన్న, రొండ్ల రవీందర్ రెడ్డి, సునీల్, సాయి బాబా, వెంకటేశ్వర రెడ్డి, రమేష్ గుప్త, దొడ్ల సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, యాదగిరి వడ్డెర, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెస్త్రీ, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, రాములు, మల్లారెడ్డి, భాస్కర్, పాండు, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, కర్నాకర్ రెడ్డి, వెంకటేష్,స్వామి, నాగరాజు, రవి, శేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవి, సుదర్శన్, రాజేందర్, భూ లక్ష్మి, మంజుల, కృష్ణా రెడ్డి, బుచ్చి రెడ్డి, భాస్కర్, ప్రకాష్, శివ గుప్త, సోమి రెడ్డి, రాజు కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం

**-ఆంకాలజీ ప్రొఫెసర్లకు 'ద బెస్ట్ ఆంకాలజిస్ట్-25' అవార్డులు ప్రధానం**



**ముషీరాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**

ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినాన్ని పురస్కరించుకుని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కోటిలోని యూనివర్సిటీ దర్బార్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వీరనారి చాకలి అయిలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్యా ధనంజయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కేర్ హాస్పిటల్ హైటెక్ సిటీ డైరెక్టర్ అసోసియేట్ క్లినికల్, సీనియర్ ఆంకాలజిస్ట్ ప్రొ.డా.గీత నాగశ్రీ, ఎం.ఎన్.జే గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రొ.డా.బి.ఉమాకాంత్ గౌడ్, ఎంఎన్జె ప్రొ.డా.జి.జోసఫ్ బెంజిమెన్, జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి కౌన్సిల్ అడ్వైజర్ డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, టీసీసీ అధ్యక్షులు డా.రాజనారాయన్ ముదిరాజ్, సెక్రెటరీ జనరల్ డా.కేపీ.హేమంత్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. నగరంలో క్యాన్సర్ నివారణకు కృషి చేస్తున్న ప్రముఖ ఆంకాలజిస్ట్ డా.గీతా నాగశ్రీ, ప్రొ.డా.బి.ఉమాకాంత్ గౌడ్, ప్రొ.డా.జి.జోసఫ్ బెంజిమెన్ లకు 'ద బెస్ట్ ఆంకాలజిస్ట్-25' అవార్డును ప్రొ.సూర్య ధనంజయ్ ఘనంగా సన్మానించి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.కృష్ణాజీ రావు, డా.దేవేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.యాదయ్య, ప్రముఖ వ్యాఖ్యాత వచన ప్రియా పాటిల్, జి.నవీన్ కుమార్, బత్తుల హేమంత్ పాల్గొన్నారు.

# జన్ సేవా సంఘ్ ఎన్నిక నూతన కమిటీ

**-పకటించిన సంఘ్ జాతీయ కార్యదర్శి రాజీవ్ చౌబే**




**ముషీరాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**

జన్ సేవా సంఘ్ ఉత్తర జోన్ జోనల్ అధ్యక్షుడు రాధే శ్యామ్ రాయ్ యాదవ్ అధ్యక్షతన నేరేడ్‌మెట్ ప్రాంతీయ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జన్ సేవా సంఘ్ నేరేడ్‌మెట్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జనసేన సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేరేడ్ మెట్ అధ్యక్షులుగా అధ్యక్షుడు బభన్ సింగ్, ఉపాధ్యక్షులు కుపరం చౌదరి, రాజేంద్ర సింగ్ సెంగర్, కార్యదర్శి ఎంబి.సింగ్, కోశాధికారి హాపురం, జాయింట్ సెక్రటరీ గౌతమ్ చౌదరిని నియమించారు. ఆ ప్రాంతాన్ని బలోపేతం చేయడం, సభ్యత్వ ప్రచారం గురించి చర్చించారు. నెలకు రెండుసార్లు క్రమం తప్పకుండా సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై వివక్ష చూపడం అన్యాయం

**-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు కొనసాగుతున్నాయి. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో సోమవారం మూసాపేట చౌరస్తా వద్ద పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి బీజేపికి నిర్మల సీతారామన్ కు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తు నినాదాలు చేస్తూ ఫ కార్డులతో ప్రదర్శించారు. కేంద్ర బడ్జెట్ వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపిస్తే కనీస కృతజ్ఞత లేకుండా రాష్ట్రానికి మొండి చేయి చూపించారని రమేష్ విమర్శలు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బడ్జెట్ కేటాయింపులపై ప్రతి వేదిక మీద బీజేపీ తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగడతామన్నారు. బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం పెద్ద గుండు సున్నా ఇచ్చిందని తెలంగాణ ప్రజలు కూడా రానున్న ప్రతి ఎన్నికల్లో బీజేపికి అంతే స్థాయిలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని తక్కువ అంచనా వేయొద్దని ఆయన సూచించారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డైరీ ఆవిష్కరణలో మంత్రి శ్రీధర్ బాబు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**

రాష్ట్రంలో జర్నలిస్టుల ఆయా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వీలైనంత తొందరలో చర్యలు చేపడతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖల మంత్రి, మేడ్చల్ జిల్లా ఇంచార్జి మంత్రి డి.శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ రూపొందించిన 2025 మీడియా డైరీని మంగళవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డిలతో కలిసి, ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మంత్రి ఆవిష్కరించారు. సమగ్ర సమాచారంతో టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ రూపొందించిన డైరీ జర్నలిస్టులకే కాకుండా, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీధర్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ టి మల్లయ్య, జిల్లా కమిటీ నాయకులు గోవిందు, మాణిక్య రెడ్డి , చంద్రమోహన్, రాములు, అక్బర్ భాష , శ్రీనివాస్ గౌడ్ నాగేందర్ చారి, శ్రీధర్ రావు, అనుబంధ కమిటీ కన్వీనర్లు చంద్రమౌళి, విజయ్ , దామోదర్ రెడ్డి, నియోజకవర్గ, ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు వల్ల మహేందర్ రెడ్డి, వేముల శంకర్, శేషారెడ్డి, నాయకులు బాల్ రెడ్డి, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా కేంద్ర బడ్జెట్

**-12 లక్షల వరకు పన్ను మినహాయింపు చేయడం విప్లవాత్మకమైన నిర్ణయం**

**-బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**



భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, జలకన్య సర్కిల్ దగ్గర కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నరసింహ చారి అధ్యక్షతన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పాల్గొని పాలాభిషేకం చేశారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని రంగాలకు పెద్దపీట వేస్తూ సాహసోపేతమైన బడ్జెట్ ని ప్రవేశపెట్టి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనం అన్నారు. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు చేయడం విప్లవాత్మకమైన నిర్ణయం అన్నారు. పేద, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రతి ఒక్కరికి కూడా అనుకూలమైన బడ్జెట్ అన్నారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు సమున్నత స్థానాన్ని బడ్జెట్ లో కల్పించారని అన్నారు. దేశ ప్రగతియే బిజెపి లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉంది అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరావు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మనీ భూషణ్, బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, రాజు, ఆర్కే చారి, విష్ణు, ఆంజనేయులు యాదవ్, జ్యోతి వెంకటస్వామి రెడ్డి, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను అభివృద్ధి పరచి సంరక్షణ పనులు చేస్తూ గుర్రపు డెక్క తొలగించి దోమలను నివారిస్తాం

**-పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరకపూడి గాంధీ**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నయని, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మంగళవారం గుర్రపు డెక్క తొలగింపు పనులకు శంకుస్థాపన చేశారు. సంరక్షణ పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడలని, దీంతో దోమల బెడద తగ్గునని గాంధీ తెలిపారు. గుర్రపు డెక్క మళ్ళీ రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గుర్రపు డెక్క తొలగింపు ద్వారా సంరక్షణ, దోమల నిల్వ లేకుండా ఉంటుందని, అదేవిధంగా చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని గాంధీ తెలిపారు. చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం, అలుగు నిర్మాణం మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నామని, చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా ప్రణాళికతో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్లమ్మ చెరువును తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని గాంధీ తెలిపారు. చెరువుల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు చేసినట్లు తెలిపారు. త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ తెలిపారు. చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను, అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యేకి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే. అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని అన్నారు. తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని, చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గంలోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా లంకాల దీపక్ రెడ్డి

**-సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు జి.అనూహ్య రెడ్డి**



**ముషీరాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**

బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన లంకాల దీపక్ రెడ్డిని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యురాలు పి.అనూహ్య రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మంగళవారం ఆమె నివాసంలో పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో లంకాల దీపక్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతను అదృష్టంగా భావించి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించిన అధిష్టానానికి ఈ సందర్భంగా దీపక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. అనూహ్య రెడ్డి మాట్లాడుతూ దీపక్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనుహ్య రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ సమావేశం



**యాచారం, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అన్ని గ్రామాల్లోని అనుబంధ ఓటర్ల జాబితాలకు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితాలను అందుబాటులో ఉంచామని ఓటర్లంతా అన్ని వివరాలను జాబితాల్లో సమగ్రంగా పరిశీలించుకునేలా నాయకులు ఓటర్లకు సహకరించాలని కోరారు. ఈ మేరకు నాయకులు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

# పాపిరెడ్డి నగర్ బస్తీ కోసం అహర్నిశలు కృషి చేశా

**-ఆవు దూడ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించండి : అధ్యక్ష అభ్యర్థి చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో ఈ నెల 7న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం నిర్వహించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి యజమానులను కలిసి ఆవు దూడ గుర్తుపై ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తులకు కచ్చితంగా ఓటేస్తామని స్పష్టం చేశారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బస్తీలో ప్రధాన సమస్యగా మారిన వాటర్ ప్లాంట్ తొలగించేందుకు నిరంతరం బస్తి వాసులకు అండగా ఉంటానని హామీనిచ్చారు. అక్రమ వాటర్ ప్లాంట్ల ద్వారా వ్యాపారాలు చేస్తూ భూగర్భజలాలు తోడేస్తున్న నిర్వాహకులకు సహకరించే అభ్యర్థికి ఓటు వేస్తే బస్తీలో నీటి శోభ%శీ% తప్పదు అన్నారు. ఇంటి యజమాను అందరూ ఆలోచించి బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే అభ్యర్థికి ఓటు వేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇంటి యజమానులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# Vrఆసుపత్రి లో కంటోన్మెంట్ బోర్డు అధికారుల తనిఖీలు




**స్థానిక ప్రజల ఫిర్యాదులతో స్పందించిన బోర్డు అధికారులు ...**

**brs నాయకుడు టీంకు గౌడ్ ceo కు ఫిర్యాదు ..**


**ఫోటోరైటప్ ..**

**సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ ceo కు రాసిన లెటర్ .**

**బోయినపల్లి లోని vr ఆసుపత్రి ..**

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్.4(ప్రజా జ్యోతి )**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి లో గల vr ఆసుపత్రి లో మంగళవారం కంటోన్మెంట్ బోర్డు %ఎవశీ% మధుకర్ నాయక్ ,కంటోన్మెంట్ ఇంజనీర్లు ఫణికుమార్, జిష్ణు తమ సిబ్బంది తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు . తనిఖీలలో భాగంగా ఆసుపత్రి నిర్వాహకులను వివిధ ప్రశ్నలు అడిగారు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో హోమియోపతి వైద్య అందిస్తున్నారా అని ప్రశ్నించారు . ఆసుపత్రిలో వున్నా వైద్యు ల వివరాలు తీసుకురమ్మని ఆదేశించారు , గత రెండు రోజులక్రితం బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ లేఖతో బోయిన్‌పల్లిలోని వీఆర్ ఆసుపత్రిలో సీఈఓ అద్వర్యం లో తనిఖీలు చేశారు . ఆసుపత్రికి సంబంధించిన అనుమతి పత్రాలు, భవన నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్సు సహా ట్యాక్స్ వివరాలు బుధవారం బోర్డు కార్యాలయంలో అందజేయాలని vr ఆసుపత్రి యజమాన్యన్ని ఆదేశించారు. ఇటీవల కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరి,బోయినపల్లి సీతారాంపురం కు చెందిన మధుసూదన్ గౌడ్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం బోయినపల్లి ప్రాంతం లో ఆందోళన సృష్టించింది , ఈ ఘటనపై స్థానిక brs నాయకుడు టీంకు గౌడ్ ,బాధితుడి కుటుంబ సభ్యులు , మరి కొందరి



J. Ramakrishna B. Tech
Member

Secunderabad Cantonment Board
Under Ministry Of Defence, (Govt of India.)
Office: Secunderabad Cantonment Board,
Court Compound Sardar Patel Road,
Secunderabad - 500003.

Lr No: 171/Office of the Member/SCB/2025 Dt. 01.02.2025

Dear Sri Madhukar Naik Ji,

Sub :: Request to constitute a Committee/inspect the VR Hospital premises, Bowenpally and verify the condition of the building, trade licenses etc., and compliance of of Cantonments Act-2006- Reg.

***

With reference to the above cited subject and several representations I had received from the the residents of Cantonment area and also with reference to the news articles published in the local dailies regarding VR Hospitals located at Bowenpally, Secunderabad Cantonment area.

It was brought to my notice about the un-fortunate incident due to the negligence of the hospital Staff & Hospital Management. In this regard, I am to request you to conduct a detailed enquiry and find-out whether the Hospital has obtained building plan sanction from SCB, Trade license, whether the structure of the hospital is fit to carry out business to run the hospital, Waste management disposal mechanism, fire safety norms, property taxes etc., are in compliance with the Cantonments Act-2006. The whole process is to be carried-out to ensure whether the life of the patient is safe or at risk in the hospital.

In this regard, I request you to constitute a Committee or depute officials of all the concerned departments to visit the VR Hospital and thoroughly verify the above facts. Further, you may also include me as one of the Members in the Committee to find-out the actual facts and preferably the Committee should be directed to visit the Hospital either on 3rd or 4th February, 2025 to ascertain the facts.

Thanking you & kindly do the needful.

Yours faithfully,
(J. RAMAKRISHNA)
Member
Secunderabad Cantonment Board

To
Shri D. Madhukar Naik Ji,
Chief Executive Officer
Secunderabad Cantonment Board

ఫిర్యాదుల తో కంటోంమ్మెంట్ బోర్డు అధికారులు , వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, పోలీసులు చర్యలకు చేపట్టారు . వీఆర్ ఆసుపత్రికి సంబంధించి సరైన అనుమతులు లేవని తమ విచారణ లో తేలినట్లైతే చర్యలు తీసుకుంటామని సీఈఓ తెలిపారు, వీఆర్ ఆసుపత్రి అక్రమాలు , నకిలీ వైద్యులు వైద్యం తో అమాయకుల ప్రాణాలు బలిగొంటున్న ఇలాంటి ఆసుపత్రుల పైన బోర్డు అధికారుల తనిఖీ లతో కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అనుమతుల్లేకుండా కొనసాగుతున్న పలు ఆసుపత్రుల నిర్వాహకుల్లో ఆందోళన మొదలైంది. అంతేకాకుండా v r ఆసుపత్రిలో సరైన ఫైర్ సేఫ్టీ , అంబులెన్స్ స్ట్రెచర్ , సౌకర్యాలు సరిగా లేవని అంతేకాకుండా ఆసుపత్రి భవనం పై అంతస్థులో అనధికారికంగా నిర్మాణాలు చేపట్టి నాట్లు అవి ఆసుపత్రికి ప్రమాదకరమని అధికారులు గుర్తించినట్లు సమాచారం ప్రాణాలతో చెలగాటాన్ని సహించం : రామకృష్ణ, బోర్డు సభ్యుడు ప్రజారోగ్యానికి భరోసా కల్పించాల్సిన ఆసుపత్రులే ప్రమాదకరంగా మారితే చూస్తూ ఉండేది లేదు , అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు ప్రాణులు రక్షిస్తారని ఆసుపత్రిలో చేరితే పేద ప్రజల ప్రాణాలు నకిలీ వైద్యం తో ప్రాణాలు తీస్తుంటే కఠిన చర్యలు తప్పవు , v rఆసుపత్రి బాధితులు కలిసి వారి బాధలను చెప్పుకుంటూ విలపించారు వారి ఫిర్యాదు మేరకు ఆస్పత్రిలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని విచారణ కమిటీ వేయాలని బోర్డు సీఈఓ కు లేఖ వ్రాసాను స్పందించిన అధికారులు తనిఖీలు చేశారు

# ఘనంగా శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి 25వ వార్షిక మహోత్సవం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధి మహాదేవపురంలో గల శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి 25వ వార్షిక మహోత్సవాలు జగన్ గురూజీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు జగన్ గురువు ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేశాలు ఆధ్వర్యంలో తెలంగాణ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని పట్నం మహేందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి సంజీవరావు, మేకల మైకల్, భీమ్ రావు, రేష్మ, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కే బాబు, రాజుముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష సమావేశం




అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 04( ప్రజా జ్యోతి )

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని హయత్ నగర్ లోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో యు.శ్రీవాణి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని 14 గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఓటర్ల జాబితాలో కొత్తగా చేర్పులు తొలగింపుల సవరణలు చేయడం జరుగుతుందని దీనిపై అభ్యంతరాలను స్వీకరించి ఈనెల 6న తుది జాబితాను విడుదల చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ను చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమిషనర్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అత్తెలి రవీందర్, కమిషనర్ కు సన్మానం మల్లారెడ్డి, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి అందచేత

రాయికోడ్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల పరిధిలోని సింగితం గ్రామానికి చెందిన బోయిని ప్రవీణ్ s/o సత్తయ్య అనే బాధితుడికి ఎస్సై నారాయణ సెల్ ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో అప్లికేషన్ చేయాలన్నారు. దానిద్వారా పోయిన సెల్ ఫోను గుర్తించవచ్చని, సెల్ఫోన్ పోయిన వెంటనే ఆన్లైన్ సెంటర్లో లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్,తుకారం తదితరులు ఉన్నారు.



# మాదిగలు వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనకు సిద్ధం కావాలి

**– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ**

చేవెళ్ల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):

మాదిగలు వేల గొంతులు లక్ష డప్పులు ప్రదర్శన కార్యక్రమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రతి మాదిగ భాగ్య స్వాములు కావాలన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి మాదిగలు డప్పుతో హైదరాబాద్ కు తరలిరావాలన్నారు. దామరగిద్ద గ్రామ నూతన కమిటీ ఎన్నిక గ్రామ అధ్యక్షుడిగా తాళ్లపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా బోద సిమోన్, ప్రధాన కార్యదర్శి బోడ పవన్ కుమార్, కార్యదర్శి డప్పు మహేందర్ ఖానాపురం ప్రశాంత్, అధికార ప్రతినిధి కానాపురం నరేందర్, కోశాధికారి ఖానాపురం నరసింహులు, రచన కార్యదర్శి బోడ యెషోబ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు అనంతరాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి

**– ఏసిపి కెపివి రాజు**

**–సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన**

యాచారం, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని అందుకు తగిన విధంగా నిరంతరం కృషి చేయాలని ఏసిపి కెపివి రాజు అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కీ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మేడిపల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై, డ్రగ్స్ నియంత్రణపై అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించారు. ఏసీపీ మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు లేనిపోని ఆశలతో ఎరవేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని విద్యార్థులు అవసరానికి మాత్రమే సెల్ ఫోన్లు వినియోగించాలని అన్నారు. ప్రధానంగా డ్రగ్స్ మహమ్మారితో యువత అర్థాంతరంగా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని విడవకుండా జీవితంలో ఏదైనా సాధించగలననే నమ్మకంతో, బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది ఎదురైనా పోలీసు శాఖ అండగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి, టీచర్లు, విద్యార్థులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాల్లో తప్పుడు సమాచారాన్ని ఇవ్వడంపై పోరాడటానికి కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో పరిష్కారాల్ని ఆవిష్కరించనున్న వేవ్స్ 2025

Posted On: 04 FEB 2025 12:12PM by PIB Hyderabad

ఇండియా సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) సహకారంతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ 'ట్రూత్‌టెల్ హ్యాకథాన్ చాలెంజ్'ను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (డబ్ల్యూఏవీఈఎస్.. 'వేవ్స్') 2025లోని క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్ (సీఐసీ)కి చెందిన ఒకటో సీజనులో ఈ హ్యాకథాన్ ఓ భాగంగా ఉంది. ఈ చాలెంజ్.. ప్రత్యక్ష ప్రసారంలో తప్పుడు సమాచారాన్ని ఇస్తున్న ధోరణులను పరిష్కరించడానికి కృత్రిమ మేధ (ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్– ఏఐ) చోదక శక్తిగా నిలిచే పరిష్కారాలను అభివృద్ధిపరచాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఒక ప్రధాన కార్యక్రమం. నకిలీ సమాచారంపై పోరు ప్రస్తుతం ప్రసార మాధ్యమాలు చాలా వేగంగా విధులను నిర్వహిస్తున్నాయి. అంతే వేగంగా తప్పుడు సమాచారం చలామణీ అవుతోంది. వాస్తవాల ప్రాతిపదికన తప్పుడు సమాచారాన్ని గమనించే సవాలు ప్రసార సంస్థలకు, జర్నలిస్టులతోపాటు ప్రేక్షకులకు కూడా క్లిష్టంగా ఉంటోంది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి లోకి తెస్తున్న వర్గాల ఆచూకీని కనిపెట్టి, నిజాన్ని నిగ్గుతేల్చేందుకు కృత్రిమ మేధను ఉపయోగించుకొంటూ కొన్ని సాధనాలను రూపొందించాల్సిందిగా డెవలపర్లను, డేటా సైంటిస్టులను, మీడియాలోని వృత్తినిపుణులను ఈ హ్యాకథాన్ కోరుతోంది. దీనికోసం రూ.10 లక్షల విలువైన బహుమతులను ఇవ్వనున్నారు. గెలిచే జట్లకు నగదు బహుమతులను ఇవ్వడం, మార్గదర్శకత్వాన్ని అందించే అవకాశాలను కల్పించడంతోపాటు ప్రాథమిక దశలో ప్రముఖ సాంకేతిక నిపుణుల వద్ద నుంచి సహాయసహకారాలను కూడా అందజేయనున్నారు. ఇప్పటి వరకు, హ్యాకథాన్ లో పాల్గొనదలచిన వారి వద్ద నుంచి చక్కని ప్రతిస్పందన వచ్చింది. ప్రపంచంలో వివిధ దేశాల నుంచి 5,600కు పైగా ఈ హ్యాకథాన్‌లో పాల్గొనేందుకు ముందుకువచ్చి రిజిస్ట్రేషన్లను పూర్తి చేయించుకొన్నారు. ఈ హ్యాకథాన్‌లో పాల్గొనదలుస్తున్న వారిలో 36 శాతం మంది మహిళలున్నారు.



## అకస్మాత్తుగా చిలుకూరు గ్రామాన్ని సందర్శించిన మత్స్య శాఖ అధికారులు





మొయినాబాద్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని చిలుకూరు మత్స్య సహకార సంఘం సందర్శించిన మత్స్యశాఖ ప్రధాన కార్యాలయం జాయింట్ డైరెక్టర్ వి. శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ టి. శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి బి. పూర్ణిమ చిల్కూర్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది మత్స్యకార భవనం దగ్గర ఉన్న గవర్నమెంట్ ల్యాండ్ ఎక్కడ చూయించిన లేనిపక్షంలో ముదిరాజ్ భవనం ఖాళీ స్థలంలో కొత్త టెక్నాలజీతో మార్కెట్ సంఘం చేపలు అమ్ముటకు దాంతోపాటు స్టోరేజ్ చేసు కొనుటకు మినీ ట్యాంక్ ను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు చిలుకూరు మత్స్యకార సంఘానికి ఎలాంటి సమస్య ఉన్న ఏమి అవసరమో మాకు తెలియజేస్తే మేము అందుబాటులోకి తెస్తామని వారు తెలిపారు అధ్యక్షుడు వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ చిలుకూరు మత్స్యకార సొసైటీని మోడల్ సొసైటీ గా తీర్చిదిద్దాలని రంగారెడ్డి జిల్లాలోనే చేపల అమ్మకం ఉదయం సాయంత్రం 500ల కేజీల పైచిలుకు చేపలను ఇక్కడ విక్రయించడం జరుగుతుంది అందుకని మా గ్రామాన్ని మోడల్ సొసైటీ గా మార్చాలని మా గ్రామంలో నూతన టెక్నాలజీతో డిపార్ట్మెంట్ వద్ద మత్స్య సహకార సంఘం ఏమేమి ఉన్నాయో అందుబాటులోకి తేవాలని అధ్యక్షులు మంచి రేవుల శ్రీరాములు ముదిరాజ్ , వైస్ ప్రెసిడెంట్ గరుగు రాజు ముదిరాజ్, తేవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు చేపట్టాలి









**-విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**-పాఠశాల తనిఖీలో జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి

విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు చేపట్టాలని,ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం బి కే లక్ష్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ నిర్వహించేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని,విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రాథమిక ప్రక్రియ,భాష నైపుణ్యాలను పెంపొందించేలా చూడాలన్నారు.పాఠశాలలోని కిచెన్ పరిసరాలను,స్టోర్ రూమ్ పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజన అందించాలని విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని అందించాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు మహిళా సంఘాలకు మాత్రమే అవకాశం కల్పించాలని, నాణ్యమైన గుడ్లను విద్యార్థులకు అందించాలని అన్నారు.విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థుల ఎదుగుదల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని,విద్యార్థులు ఉపాధ్యాయుల సలహాలు పాటించి మంచిగా చదువుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట అమరాబాదు తహసిల్దార్ శైలేంద్ర,పంచాయతీ సెక్రటరీ రమ్య,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజి విగ్రహం కోసం 50000/- విరాళం అందజేసిన బాకారం మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి

**-చిలుకూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చదువు రాముచందర్ ముదిరాజ్ 25000/-**

**-పాలగోల్ల అశోక్ యాదవ్ 21000/-**

మొయినాబాద్ ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి )







మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం పెట్టాలని. యువత దృఢ సంకల్పంతో ఫిబ్రవరి 19 తేదీన చత్రపతి జయంతి, సందర్భంగా మంగళవారం ఉదయం నుండి చందకోసం,బాకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి 50వేల రూపాయలు చత్రపతి శివాజీ కోసం తన వంతు సహాయం చేశారు, అలాగే చిలుకూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చదువు రాముచందర్ ముదిరాజ్, 25000/- అందజేశారు, హిమయత్ నగర్ గ్రామానికి చెందిన పాలగోల్ల అశోక్ యాదవ్,21000/-, జేపిఎల్ కన్వెన్షన్ యజమాని లక్ష్మారెడ్డి 11000 /- ,యెన్కెపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, 5000/- చత్రపతి శివాజీ విగ్రహం కోసం విరాళం. కోసం వెళ్లిన సభ్యులు, కుమ్మరి శివ కుమార్, గ్రామ బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ యాదవ్,శ్యామ్ లాల్, న్యాలాటి విజయ్,ప్రదీప్ ముదిరాజ్, ఆంజనేయులు యాదవ్, వాసు,సుధాకర్ ముదిరాజ్,

## నేతన్నకు"తెలంగాణ చేనేత అభయ హస్తం"పథకం ప్రారంభం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):"



తెలంగాణ చేనేత అభయ హస్త పథకం"లో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు(పొదుపు నిధి) పథకంను పునః ప్రారంభం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు మరియు సాంఘిక భద్రత కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులు సహకార రంగము/ సహకారేతర రంగంలో ఉన్నటువంటి వారికి మరియు దాన్ని సంబంధిత రంగుల అద్దకం/ డిజైనింగ్/వార్పింగ్/వైండింగ్ మరియు సైజింగ్ చేసే అందరికీ ఈ పథకం వర్తిస్తుందని,18 సంవత్సరాలు పైబడిన వారు కనీసం 50% చేనేత వృత్తి నుండి ఆదాయం పొందే కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఇందులో భాగంగా ప్రతి కార్మికుడు ప్రతినెల15వ,తేదీ లోపల తను సంపాదించిన వేతనం నుండి 8% ఆర్ డి-1కు జమ చేసుకోవాలి.తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే 16% వేతనాలను సంబంధిత ఆర్ డి2 ఖాతాకు జమ చేయనున్నట్లు మరియు ఎట్టి పరిస్థితులలో ఆర్.డి డబ్బును 24 నెలల లోపు తీసుకొనుటకు అనుమతింపబడదని తెలిపారు.లబ్ధి పొందు చేనేత కార్మికుడు, సహాయ సంచాలకులు చేనేత మరియు జోలి శాఖ వారు ఉమ్మడిగా ఆర్ డి-1మరియు ఆర్ ది -2 ఎస్ బి ఖాతాలను జాతీయ బ్యాంకులో తెరువవలెనని అన్నారు.ఈ పథకంకు అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారుల మరియు అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈ నెల 15లోగా సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయమునకు సమర్పించాలని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ కి ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

**-అసెంబ్లీలో మాట ఇచ్చాడు మాట నిలబెట్టుకున్నాడు**

**-దట్ ఇస్ ద లెజెండ్ ఇన్ ద సీఎం రేవంత్ రెడ్డి**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 04:**





కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపినప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,అసెంబ్లీ సాక్షిగా కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు చేస్తాము అని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి,మంగళవారంరోజు మాట నిలబెట్టుకోవడం జరిగింది. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకోవడం జరిగింది.

## డాక్టర్ గిరిధర్ స్మారకార్థం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

**- టెన్ బై టెన్ జిపిఏ సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయల బహుమతి**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి చెందిన 1985 ఎస్ఎస్సి బ్యాచ్కు చెందిన మిత్ర మండలి బృందం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గణిత శాస్త్రం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిత్ర మండలి అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ మిత్రుడు కీర్తిశేషులు డాక్టర్ గిరిధర్ స్మారకార్థం విద్యార్థులు విద్యార్థినిలకు టెన్త్ క్లాస్ గణిత శాస్త్రం మెటీరియల్ అందజేయడం జరిగిందని మండికారి బాలాజీ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా టెన్త్ క%ో

# కన్నులపండగగా శ్రీ గట్టు తిమ్మప్ప రథోత్సవం









**-అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ పద్మావతి, వెంకటేశ్వర స్వాముల కళ్యాణం**

**-భక్తుల గోవింద నామాలతో మారుమోగిన గట్టు తిమ్మప్ప కొండ**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మాద్వార్ గ్రామంలో గట్టుపై కొలువుతీరిన శ్రీ గట్టు తిమ్మప్ప జాతర ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులతో తెల్లవారుజాము నుండి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం కిటకిటలాడింది.. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై బాసిల్లుతున్న భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలువబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో రెండవరోజు మంగళవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం, తులసి పుష్పార్చనతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం 12 గంటలకు శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో మేళతాళాలతో భక్తులు స్వామివారిని గట్టు కిందకు తీసుకువచ్చి బ్రాహ్మణులు, ఆలయ అర్చకులు జాతర ఉత్సవాలకు విచ్చేసిన వేలాది మంది భక్తుల మధ్య శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వాముల వారి కళ్యాణం అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో కొండపైకి తీసుకువెళ్లిన వెంబడే వివిధ ప్రాంతాల నుంచి జాతర ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు కోనేటిలో స్నానాలు ఆచరించి తలపై గండజోతులతో భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ కొండపైకి వెళ్లి స్వామివారికి పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించి దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామికి దాసంగాలు పెట్టారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించి పల్లకీలో మేళతాళాల మధ్య గోవింద నామాలు స్మరిస్తూ గట్టు కిందికి తీసుకువచ్చి రథోత్సవం చుట్టు ప్రదర్శనలు చేసి స్వామివారిని రథోత్సవం పై ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళారతి ఇవ్వడం జరిగింది. జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా అంటూ రథోత్సవాన్ని లాగేందుకు పోటీపడ్డారు. దీంతో వేలాదిమంది భక్తుల మధ్య మాద్వార్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (గట్టు తిమ్మప్ప స్వామి) రథోత్సవం కన్నుల పండగగా జరిగింది. జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మక్తల్ ఎస్ఐ. భాగ్యలక్ష్మి రెడ్డి పోలీస్ ఇబ్బందితో ప్రతిష్ట ఏర్పాటు చేశారు. ఇట్టి కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు, ఆలయ పూజారి సురేందర్, అర్చకులు అరవింద చారి, మఠం కృష్ణచారి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కట్ట సురేష్,మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, కాచువార్ మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి, సాక్షి రిపోర్టర్ బాలరాజు,శ్రీనివాస్ రెడ్డి శంకర్, సత్యనారాయణ, విశ్వనాథ్,లక్ష్మయ్య, సౌరప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, నాగరాజ్, శేఖర్, రాజేందర్ గ్రామ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ గుంటి రంగస్వామి రథోత్సవం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**





నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని కర్నే గ్రామంలో వెలసిన శ్రీ గుంటి రంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం రథోత్సవం కన్నుల పండువగా సాగింది. అశేషమైన భక్తజన జయ జయ ధ్వానాల మధ్య ఆలయ ఆవరణలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రథాన్ని ముందుకు లాగారు. అంతకుముందు ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదానం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఎద్దుల బండి గిరిక పోటీలు, సాయంత్రం 6 గంటలకు పాలవుట్ల ఉత్సవం నిర్వహించనున్నారు.

# స్లిప్ టెస్ట్ కు కు హాజరు కాలేదని శివ మాల వేసిన విద్యార్థి ని కొట్టిన ప్రైవేట్ టీచర్





**-కొట్టొద్దని తోటి విద్యార్థులు వారించిన మీ దేవుడు వచ్చి ఎగ్జామ్ రాస్తాడా..? అంటూ వక్రంగా మాట్లాడిన ఉపాధ్యాయుడు**

**-విషయం తెలిసి పాఠశాల ముందు ఆందోళన దిగిన శివ స్వాములు**

**-జడ్చర్ల మున్సిపాలిటీలోని కిడ్స్ వరల్డ్ పాఠశాలలో ఘటన**

జడ్చర్ల : ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)

పాఠశాలలో స్లిప్ టెస్ట్ కు హాజరు కాలేదని శివమాల ధరించిన విద్యార్థి ప్రవేట్ పాఠశాల టీచర్ చెయ్యి చేసుకున్నాడు తోటి విద్యార్థి శివమాల ధరలలో ఉన్నాడని శివమాలలో ఉన్న వారిని కొట్టొద్దని తోటి విద్యార్థులు టీచర్ను వారించగా దేవుడు వచ్చి పరీక్ష రాస్తాడా..? అంటూ విద్యార్థిని ఉపాధ్యాయుడు మళ్ళీ కొట్టాడు ఈ ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న కిడ్స్ వరల్డ్ ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకుంది బాధిత విద్యార్థి శివ స్వాములు తెలిపిన వివరాల ప్రకారం మరికల్ గ్రామానికి చెందిన విద్యార్థి గజల పట్టణంలోని కిడ్స్ వరల్డ్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు కాగా శివ భక్తుడైన విద్యార్థి శివ మాల ధరించాడు కాదా రెండు రోజుల క్రితం పాఠశాలలో స్లిప్ టెస్ట్ నిర్వహించారు స్లిప్ టెస్ట్ కు హాజరు కాలేకపోయాడు. మంగళవారం పాఠశాలకు హాజరైన విద్యార్థిని ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రన్ జాన్ పరీక్షకు ఎందుకు హాజరు కాలేదా అంటూ విద్యార్థి నీ తరగతి గదిలోనే కొట్టాడు దీంతో సమాచార విద్యార్థులు శివమాల ధరలు ఉన్న వారిని కొట్టకూడదని ఉపాధ్యాయుడికి విద్యార్థులు సూచించారు శివమాల ధరిస్తే పరీక్షలు దేవుడు వచ్చి రాస్తాడా అంటూ మళ్లీ కొట్టాడు దీంతో బాధిత విద్యార్థి మధ్యాహ్నం శివ స్వాములకు తెలపడంతో ఒక్కసారిగా శివమాల ధరన శివ స్వాములు శివ భక్తులు పాఠశాల వద్దకు వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు శివమలధరణ చేపట్టిన విద్యార్థిపై చేయి చేసుకోవడంతోపాటు దేవుని పట్ల చులకనగా మాట్లాడిన ఉపాధ్యాయుని కఠినంగా శిక్షించాలని పాఠశాల యజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాఠశాల ముందు బైఠాయించారు విషయం తెలుసుకున్న స్థానిక పట్టణ, రూరల్, సిఐలు ఆదిరెడ్డి నాగార్జున గౌడ్ ఇబ్బందితో పాఠశాల అదొక చేరుకున్నారు ఈ ఘటనపై పాఠశాల యజమాన్యంతో మాట్లాడి శివ స్వాములకు తల్లి చెప్పే ప్రయత్నం చేశారు ఈ ఘటనపై శివ స్వాములు స్థానిక పోలీసులకు పాఠశాల యాజమాన్యంపై ఉపాధ్యాయుడు పై ఫిర్యాదు చేశారు ఈ ఘటన పట్టణంలో దావనంలో వ్యాపించడంతో పట్టణంలో శివ స్వాములు ఒక్కొక్కరుగా పాఠశాల వద్దకు చేరుకుంటున్నారు శివ భక్తుల పట్ల ఉపాధ్యాయుడు వ్యవహరించిన తిరు పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి స్కూల్ యాజమాన్యం దిగి వచ్చి విద్యార్థి పై చేయి చేసుకున్న ఉపాధ్యాయుడితో విద్యార్థికి శివ స్వాములకు క్షమాపణ చెప్పడంతో శివ స్వాములు శాంతించారు.

# పద్యాల పోటీలు విజయవంతం...

**-పోటీలలో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది... జిహెచ్ఎం మారేపల్లి శ్రీనివాసులు**

జడ్చర్ల : ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక స్థాయి పాఠశాలలకు పద్యాల పోటీ నిర్వహించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన వారు మాట్లాడుతూ పద్యాల పోటీల వల్ల విద్యార్థులకు అనేక లాభాలు మరియు ఉపయోగాలు ఉన్నాయన్నారు. అవి వివిధ రంగాలలో వారి అభివృద్ధికి తోడ్పడతాయి. భాషా నైపుణ్యం పెంపొంది పద్యాలు చదవడం, రాయడం ద్వారా భాషాపై పట్టు పెరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హెడ్మాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు అనంతప్ప మాట్లాడుతూ పద్యాల పోటీల వల్ల శబ్దం, అర్థం, ఛందస్సు, వ్యాకరణం పై అవగాహన కలుగుతుందన్నారు. ఆలూరు హెడ్మాస్టర్ యుగంధర్ సార్ మాట్లాడుతూ సృజనాత్మకత,కళాత్మకత పెంపొందిస్తుందన్నారు. కవిత్వంపై ఆసక్తి పెరిగి, సాహిత్య పట్ల మక్కువ కలుగుతుందన్నారు. పెద్ద ఆదిరాల హెడ్మాస్టర్ మల్లయ్య మాట్లాడుతూ పూర్వకాల మహాకవుల పద్యాలు వల్ల నైతిక విలువలు నేర్చుకోవచ్చు మరియు జీవితానికి ఉపయోగపడే పాఠాలు పద్యాల ద్వారా నేర్చుకోవచ్చు అన్నారు. వాక్చాతుర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ అన్నారు. వక్తలు మాట్లాడుతూ పద్యాలను మధురంగా పఠించడం వల్ల మాట్లాడే శైలి మెరుగవుతున్నారు. పెద్ద వారి ముందు పద్యాలను వినిపించడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తెలుగు సాహిత్యం, చారిత్రక కవులు, వారి రచనలు తెలుసుకునే అవకాశం లభిస్తుంది. దేశ, భాషా సంస్కృతుల గురించి మరింత అవగాహన ఏర్పడుతుంది. పద్యాలను గమనించడం, కర్ణపాఠం చేయడం మెదడుకు వ్యాయామంగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఇది చదువులో కూడా సహాయపడుతుంది. పద్యాల పోటీలు విద్యార్థులకు భాషా పరంగా, వ్యక్తిత్వ పరంగా, మరియు విజ్ఞాన పరంగా ఎన్నో లాభాలను అందిస్తాయి. అవి భవిష్యత్తులో మంచి వక్తలు, కవులు, రచయితలు, సాహిత్య ప్రేమికులు గా మారేందుకు సహాయపడతాయి. 'పద్యాలు పండితుల మాణిక్యాలు – వాటిని కాపాడటం మన భాద్యత!" విద్యార్థుల పోటీలలో ఐదవ తరగతి స్థాయిలో సింధుజ ప్రాథమిక పాఠశాల కోడుగల్ ప్రథమ స్థానం ప్రశాంతి రామస్వామి గుట్ట తండా ద్వితీయ స్థానం నిహారిక పెద్ద ఆదిరాల తృతీయ స్థానం గెలుపొందారు. నాలుగవ తరగతి స్థాయిలో రామస్వామి గుట్ట తండా అంకిత లింగంపేట్ సుహాసిని కోడుగల్ భాను ప్రకాష్ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు వచ్చాయి. మూడో తరగతి స్థాయిలో రామస్వామి గుట్ట కీర్తన కోడుగల్ లోహిత్ లింగంపేట్ మన్విత ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుపొందారు. పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సావిత్రి, సుజాత మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తపస్ మండల అధ్యక్షులు మధు యలకంటి భాస్కర్ ప్రైమరీ టీచర్స్ మండల అధ్యక్షుడు సామ మల్లయ్య, సిఆర్పీ వాచ్య మల్లికార్జున్ కృష్ణ ఎల్లయ్య రాజీవ్ రెడ్డి శారద రెహానా వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





# నిబంధనలను పాటిస్తూ వాహనం నడపాలి

**-ఎస్సై కురుమయ్య.**




నర్వ మండలం ఫిబ్రవరి - 04 (ప్రజా జ్యోతి)

నిబంధనలను పాటిస్తూ,వాహనం నడపాలని నర్వ ఎస్సై కురుమయ్య సూచించారు.నర్వ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ సేఫ్టీ తదితర అంశాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలని,వాహన సంబంధ ధృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.మద్యం సేవించి,సెల్ఫోన్ మాట్లాడుతూ వాహ నం నడపరాదని సూచించారు.ప్రమాదాల నివారణలో తమవంతు తోడ్పా టును అందించాలని కోరారు.మైనర్ లకు వాహనాలు నడుపుటకు ఇవ్వకూడదని,ఎండ కాలం వస్తున్నందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఆరుబయట నిద్రించకూడదని,సైబర్ నెరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలాన్నారు.వేసవి ఎండల తాపానికి విద్యార్తులు, చిన్నారులు ఈత కొసము బావులకు,కాలువలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలాన్నారు.ఈ కార్య క్రమంలో పోలీసు అధికారులు,గ్రామస్తులు,డ్రైవర్ లు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ శాఖ 2025 సంక్షేమ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నాగర్ కర్నూల్,(టౌన్)ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ లోని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఛాంబర్ లో మంగళవారం 2025 నూతన సంవత్సర సంక్షేమ డైరీ,క్యాలెండర్ ను సూపరింటెండెంట్ ఇంజనీర్ Er. రాజ్ పాల్,గోడ క్యాలెండర్ ను DEE(T&C)ను Er B.రవికుమార్,టేబుల్ క్యాలండర్ ను SAO Dr. వి.పార్థసారథి లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ అసిస్టెంట్ సెక్రటరీ డి.రామచందర్,జోనల్ ప్రెసిడెంట్,రీజినల్ ప్రెసిడెంట్ కె.లక్ష్మయ్య,రీజినల్ కార్యదర్శి కంటి శివప్రసాద్,రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్,డివిజన్ అధ్యక్షుడు ఎస్.ఢబాలస్వామి,డివిజన్ కార్యదర్శి నాగభూషణం, అచ్చంపేట సబ్ డివిజన్ నాయకులు ఎన్.రవి,ఆర్.హనుమంతు,డి.శివాజీ,కే.టిక్యా,నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ నాయకులు పి.మల్లేష్,కే.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కన్సాన్ పల్లిలో విజ్ఞాన కళాశాల

## విద్యార్థుల భాగస్వామ్య గ్రామీణ అంచనా

**-పని అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామ చిత్రపటం వేసిన విద్యార్థులు**



**అందోలు, ఫిబ్రవరి04 (ప్రజాజ్యోతి):**
పని అనుభవ కార్యక్రమంలో భాగంగా సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు భాగస్వామ్య గ్రామీణ అంచనా (పిఆర్ఏ) నిర్వహించారు. అందోలు, మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల 4వ సంవత్సర విద్యార్థులు గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం (ఆర్ఎడబ్ల్యూఈపి) నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం గ్రామంలో ఎంచుకున్న ప్రత్యేక ప్రదేశంలో గ్రామ చిత్ర పటం గీసారు. ఇందులో భాగంగా వనరుల పటం, చపాతీ చిత్రం, చలన శీలతా పటం, సమస్యల వృక్షం మరియు కాలక్రమం చార్ట్ లు వేసారు. జిల్లా వ్యవసాయ సలహా మరియు సాంకేతిక కేంద్రం శాస్త్రవేత్తలు రాహుల్ మరియు సరిత సామాజిక విజ్ఞాన కళాశాల ఏడి ఇంచార్జి డా.శ్వేత, ఇతర కోర్సుల ఇంచార్జిలు డా లక్ష్మి చల్లా, డా.సుప్త సర్కార్, డా. ప్రీతి రాణి, డా సంధ్య ల ఆధ్వర్యంలో విద్యార్థులు వారి పని అనుభవ అంశాలను వివిధ రకాల పటాలు వేసి గ్రామస్తులందరికీ వివరించి చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్థులు శేరి మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచ్ యాదాగౌడ్, గజెందర్ రెడ్డి, బుస్స ప్రభాకర్, వని ప్రభు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

## ఎస్సై వెంకట్ రెడ్డి

**- నేటి బాలలే రేపటి పౌరులు ఎస్సై వెంకట్ రెడ్డి**

**-విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి...**

**-సమాజంలో పెద్దవారిని గౌరవించాలి...**

**సిర్గాపూర్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్సై వెంకట్ రెడ్డి మంగళవారం భద్రతాపరమైన, మంచి చెడు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, తదితర అంశాలపై వివరించారు. సమాజంలో పెద్దవారిని గౌరవించాలి, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మంచి చెడుని గ్రహించాలి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే తోటి విద్యార్థులతో ప్రేమతో కలసి మెలసి ఉండాలి, ద్వేషాన్ని వదులుకొని ప్రేమానురాగాలతో కలసిమెలసి ఉండాలి. తోటి వారికీ సహాయం చెయ్యాలి. సెల్ ఫోన్ ద్వారా మంచిని కోరుకోవాలి కానీ చెడును కాదు. సెల్ ఫోన్కు బానిస కావడం అంటే దుర్వ్యసనాలకు దగ్గర కావడం వల్ల జీవితం సర్వనాశనం అవుతాయాన్నారు. అందుకని సమాజంలో విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సీతారామ్, ఫర్హన్, ప్రశాంత్, ఉపాధ్యాయబృందం, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )**




తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు ఈ రోజు ఉదయం ఝరాసంగం నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు పరమేశ్వర్ ( మేదపల్లి ) అమర్ జీత్ (కృష్ణాపూర్ ) లను మండంలోని తమ ఇంటి వద్ద అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో మంగళవారం రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచు లు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించా లని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్లు తెలిపారు ప్రజల ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయి నప్పటికీ సర్పంచులు అప్పు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని ఆ బిల్లులు చెల్లించకపోవడం విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనివారు హెచ్చరించారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని వారు ఖండించారు. తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు.

# రేణుకా ఎల్లమ్మ పెద్దమ్మల దర్శనం అమోఘం

**-అమ్మల ఆశీస్సులతో అభివృద్ధి చేద్దాం**

**-నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి**

**-జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

**కొల్చారం (ప్రజాజ్యోతి )**



ఆదిశక్తి పరాశక్తులు అయినా రేణక ఎల్లమ్మ దేవి పెద్దమ్మలను కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్చార్జ్ పిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కొంగోడులో పెద్దమ్మ తల్లిని దర్శనం మరియు పోతంశెట్టిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక మాత ఆలయాన్ని రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, మైనార్టీ సెల్ కార్యదర్శి హకీమ్, లు దర్శించుకోగా వారిని గౌడ సంఘం సభ్యులు కొమ్ముల యాదగౌడ్,రాజ గౌడ్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తీర్థప్రసాధం అందజేశారు.కొంగోడు లో ముదిరాజ్ సంఘం పెద్దలు గంప లక్ష్మయ్య ఆధ్వర్యంలో అతిథులను సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలు మరియు రేణక ఎల్లమ్మ ఆశీస్సులు అందరికీ ఎల్లప్పుడూ ఉండి గ్రామ ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వేడుకోన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి ,జిల్లా నాయకులు మరేల్లి అనిల్ ,మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘ మండల అధ్యక్షుడు గజిని వెంకట్ గౌడ్ ,మాజీ సర్పంచ్ గడ్డమీద నర్సింలు. కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్,



పోతంశెట్టిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీద రాములు ,స్వామి, గౌడ సంఘం నాయకులు అంజా గౌడ్. జోగిపేట విట్టల్ గౌడ్ ,ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కొప్పుల యేసు రాజు, మహేందర్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రియా జాలి ,ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు హరీష్ వర్ధన్, చిన్నగనాపూరు మాజీ సర్పంచ్ లక్ష్మీపతి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణుక మాత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పట్టపగలు అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలు సీజ్...

**- కోకో కోల పరిశ్రమ నుంచి కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలోకి అక్రమంగా మట్టి తరలింపు**

**- నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు**

**మనోహరాబాద్, ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి )**



మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలోకి ఓ పరిశ్రమకు అనుమతులు లేకుండా పట్టపగలే అక్రమంగా మట్టి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం, అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను పోలీసులు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# ఓటర్ల జాబితా సిద్ధం





**-జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్లు**

**-పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్,04 ఫిబ్రవరి-

గ్రామపంచాయతీ వార్డు వారి ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసి గ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం, సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు-2,52,797 ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు-2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్-09 మంది ఉన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని ఇట్టి విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సి.పి.ఐ టీఎం కాలిక్, సిపిఎం నుండి నరసమ్మ, టిఆర్ఎస్ పార్టీ ఆంజనేయులు,బిఎస్ పి సిద్ధి రాములు , బిజెపి నుంచి చల్ల నరేందర్, సి.పి ఐ నుండి విజయలక్ష్మి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల గొంతుకగా పనిచేస్తా

**-డబ్బుసంచులతో వస్తున్న వారిని నిలువరిద్దాం**

**-ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి**

**-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్**

మెదక్ (ప్రజాజ్యోతి )

తాను టీచర్ ఉద్యోగం పొందినప్పటి నుంచి రిటైర్డ్ అయ్యేంత వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేశానని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పనిచేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని టిఎన్జిఓ భవన్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్పొరేట్ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం డబ్బుసంచులతో వస్తున్న వారిని నిలువరిద్దామన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పేదలకు ప్రభుత్వ విద్య దూరమవుతున్న పట్టించుకునే కరువయ్యారని ఆరోపించారు. ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీ లు గా ఎన్నుకున్నట్లయితే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు.గత 35 సంవత్సరాలుగా నేను పూర్తిగా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో



పాల్గొన్న వారిగా మీ ముందుకు వస్తున్నానన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పటిష్టతకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్ఠతకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశం లో టిఎస్ యూటీఎఫ్, టీపీటిఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, తిరుపతి రెడ్డి, టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మారావ్, శ్రీనివాస్, టీపీటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి,టీపీటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి ఆయా సంఘాల జిల్లా నాయకులు సంగయ్య, హిరలాల్, రవీందర్ రెడ్డి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనికి చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్,04 ఫిబ్రవరి-

మెదక్ పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థుల తో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ, హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ డా.రవీంద్ర కుమార్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఏవిదమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ డా . జయ , సూపరిండెంట్ శివదయాళ్ విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.



## గాంధీ భవన్ లో సంబరాలు పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు

**-కాంగ్రెస్ నేత డాక్టర్ ఏ చంద్రశేఖర్**



జహీరాబాద్, ఫిబ్రవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )

హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో గాంధీ భవన్ లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల సభలో ఎస్సీ డిక్లరేషన్ హామీ ఇచ్చి నేడు ముఖ్యమంత్రిగా అసేంబ్లీ లో బిల్లు ప్రవేశపెట్టి, అమలు పర్చేందుకు తీసుకుంటున్న చర్యలు శూభ పరిణామం అని అన్నారు. 30, 40 ఏళ్ళ కల సాకారం కాబోతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఎవరు చేయలేక పోయారు అని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసేంబ్లీ లో ప్రకటన చేశారు అని, మాదిగల గురించి ఆలోచించే వ్యక్తి, మాదిగల సమస్యలపై అవగాహన ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. మాదిగలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అయన తెలిపారు. ఏస్సీ వర్గీకరణ,బిసి కులగణన వంటి చారిత్రాత్మక ఘట్టాలు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యర్యంలో చేపట్టాడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలురు లక్ష్యాలను చేరుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ ( ప్రజాజ్యోతి ),04 ఫిబ్రవరి-

ప్రతీ విద్యార్థి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానం లో స్థిరపడాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలో వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై మెనూ పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున సబ్జెక్టుల వారీగా బోధన సామర్థ్యాలను మెరుగుపరచుకొని ఉత్తీర్ణత సాధించాలని ఇటు చదువులు చెప్పిన గురువులకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల వసతి గృహ వార్డెన్, సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్తం లో చేరిన ముదిరాజ్ సంఘం నేతలు

**-కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్**



కొల్చారం (ప్రజాజ్యోతి ) :

రాబోయే స్థానిక ఎన్నికల్లో సమన్వయం పనిచేసి కాంగ్రెస్ పార్టీని ముందు తీసుకెళ్లాలని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు సూచించారు.మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాంపూర్ గ్రామ యువ నాయకులు నెల్లి రాజు ముదిరాజ్, గ్రామ సంఘం అధ్యక్షులు మాజీ అధ్యక్షులు ఆకుల మధు, నాయకులు కొట్టాల మధు లకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానిం చారు .రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని ముందు వరుసలో ఉంచాలని చేరిన నాయకులకు కాంగ్రెస్ పెద్దలు సూచించారు. .ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, దాకం యాదగిరి, ప్రజా సంఘం నాయకులు కాశం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం రెడ్డి, అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరెల్లి అనిల్, యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డమీద నర్సింలు, సీనియర్ నాయకులు గడ్డమీద రాములు, జోగిపేట విట్టల్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిస కావోద్దు

**- ఎస్ ఐ చంద్ర మోహన్**



జగదేవపూర్: ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి)

యువత మత్తుకు బానిస కావోద్దని జగదేవపూర్ ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం కొండపోచమ్మ దేవాలయం వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారు జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని, ముఖ్యంగా సెల్ పోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, సూచించారు. అలాగే యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా,ఉండాలని ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పెట్ బోయిని సాయి యాదవ్, తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్, పోలీస్ సిబ్బంది కళాజాత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల వద్ద రాజకీయం తగదు

**-తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లో భాగంగా మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అతిధులకు శాలువాలతో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించిన గౌడ సంఘం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయానికి భూదానం చేసిన సారా అనంత రామ గౌడ్ ని అభినందించారు. అలాగే అనంత రామా గౌడ్ ఆలయం ప్రక్కన శివాలయం నిర్మాణానికి 1లక్ష 16 వేల రూపాయలు విరాళం అందజేస్తానని సభాముఖంగా ప్రకటించడంతో ఆవుల రాజి రెడ్డి అనంతరామ గౌడ్ ని అభినందించారు .ఆధ్యాత్మిక క్షేత్రాల వద్ద రాజకీయం మాట్లాడడం తమకు రాదని అలా మాట్లాడిన వారి విజ్ఞతకే వదిలేస్తారని అన్నారు. ప్రభుత్వం హామీలన్నింటిని నెరవేరుస్తుందని ఎవరు అధైర్య పడద్దని అన్నారు. అనంతరం గౌడసంగం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ గౌని అంజాగౌడ్, మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య, సురేష్ ,బాలరాజ్ శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్ మండల యూత్ అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్ పోచయ్య గౌడి మల్లేశం, మల్లేశం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మల్ల బంద్దిగా మారింది!



**-ఇచ్చిన్న హామీల అడుగబోతే అక్రమ అరెస్టులు రేవంత్ రెడ్డి బెదిరింపులు!**

**-తెలంగాణ ప్రజల ఆలోచన విధానమే కేసీఆర్!**

**-స్థానిక సంస్థలల్లో కాంగ్రెస్ కు బుద్దిచెప్పితేనే రేవంత్ రెడ్డి మెడలు వంగుతయ్!**

చిన్నకోడూర్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రజల ఆలోచన విధానం వారి యొక్క ఆకాంక్షనే కెసిఆర్. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల సమన్వయకర్త పాల సాయిరాం అన్నారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు మండలంలో జెండా పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్న. సందర్భంగా అనంతసాగర్, చర్ల అంకిరెడ్డిపల్లి .గ్రామాలలో జండా కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన .ముఖ్యఅతిథి గా పాల్గొని సందర్భంగా రాధాకృష్ణ శర్మ, పాల సాయిరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ఆంధ్ర వలసవాదుల చేతిలో తెలంగాణ ప్రజలు నలిగిపోతున్న తరుణంలో కేసీఆర్. ఉద్యమం చేపట్టి 15 సంవత్సరాలుగా పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తాగు సాగు నీరు అందించడానికి కాలేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి అనాదికాలంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి అటు రైతులకు సాగునీరు. ఇటు ప్రజలకు తాగునీరు అందించడమే కాకుండా రైతులకు రైతు బందు రైతులకు ఇన్సూరెన్స్ లక్ష రూపాయల రుణమాఫీ .వృద్ధులకు రెండువేల పింఛన్ .గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం డెలివరీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు చేపట్టి ప్రజలను ఆదుకున్న మహా నాయకుడు కేసీఆర్ గారేనని కల్లబొల్లి మాటలతో ఇవాళ. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మైమార్పించి సాధ్యం కానీ హామీలతో నమ్మపలికి అధికారం చేపట్టి ఇవాళ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో .ప్రజల పక్షాన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి మాట్లాడని విధంగా పేగులు మెడకేసుకుంటానని మాట్లాడడం రేవంత్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని అతని గుండాయిజానికి నిదర్శనమని వారు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇయ్యాల కట్టి ఉండకుంటే ప్రజలకు రైతులకు నీళ్లు అందేవా దీనికి సమాధానం రేవంత్ రెడ్డి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, బోడిగే సదానందం, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మేడికాయల వెంకటేశం, కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, భూంపల్లి బాపురెడ్డి, ఇన్చార్యులు బాలయ్య, నరసింహారెడ్డి, రంగయ్య, శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, కాముని ఉమేష్, గాలిపెల్లి లక్ష్మణ్, భూంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి

నంగునూరు : (ప్రజా జ్యోతి )

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని సిద్ధిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ విమర్శించారు. నంగునూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సాదుల పవన్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, కేంద్రం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. విద్యను ప్రయోజనవంతంగా అభివృద్ధి చేస్తున్నామనే ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవాలు కేంద్ర విధానాలు విరుద్ధంగా ఉన్నాయనీ, జీడీపీలో విద్య రంగానికి కేటాయింపు 6 శాతం ఉండాలి కానీ, బడ్జెట్‌లో కేవలం 2.8 శాతం మాత్రమే కేటాయించారని విమర్శించారు. 100 శాతం నాణ్యమైన పాఠశాల విద్య, సమ్మిళిత వృద్ధి అనే వాగ్దానం అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పక్షపాతం చూపించింది. 8 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికీ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నోరు మెదప లేదన్నారు. బీహార్,



ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు వరాలు కురిపిస్తూ, తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు మొండి చెయ్యి చూపించడం తీరని అన్యాయమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బడే.అశోక్ నవీన్ బొజ్జ గోపి నగేష్ పాల్గొన్నారు

# మాజీ తాజా సర్పంచ్లను అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదు

**-మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు**

తొగుట ఫిబ్రవరి04 (ప్రజా జ్యోతి ):

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన 2019 నుంచి 2024 వరకు గ్రామ అభివృద్ధి చేసిన తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించలేదు కావున సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు నిర్వహిస్తే బిల్లులు బాకీ ఉన్న సర్పంచులం అడ్డుకుంటాం ఈ పోరాటంలో మా మీద కేసులైన పరవాలేదు మా ప్రాణాలు పోయినా పర్వాలేదు మా బిల్లులు మాకు చెల్లించాలి డబ్బులు అప్పులకు తెచ్చి అభివృద్ధి పనులు చేసాం వడ్డీలకు ఇచ్చిన వారితో వేధింపులు మొదలైనవి కొంతమంది సర్పంచుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నవి కొంతమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు అయినా ఈ ప్రభుత్వం మా పైన కక్ష సాధింపు జరుగుతున్నది ప్రభుత్వం మా బిల్లులు చెల్లించి ఎన్నికలు




నిర్వహించాలి గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలి కులగణంకాలు పూర్తి అయిన తర్వాత రిజర్వేషన్లు నిర్వహించి ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నాం. అరెస్ట్ అయిన సర్పంచ్ లు. సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి చిక్కుడు చంద్రం. సిలివేరి జ్యోతి మల్లారెడ్డి. మాధవ రెడ్డి గారి ప్రేమల చంద్రారెడ్డి. మంగ రేణుక నరసింహులు మొదలైన వాళ్ళను అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు.

# విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు

జగదేవపూర్: ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల కేంద్రం లోని బాలికల పాఠశాలలో మంగళవారం మండలస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించడం జరిగింది.

ఈ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం కే.కీర్తన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వట్టిపల్లి, ద్వితీయ స్థానం సిహెచ్. ప్రదీప్ జెడ్ పి హెచ్ ఎస్ గొల్లపల్లి, తృతీయ స్థానం ఎం.ప్రియాంక ,జెడ్ పి హెచ్ ఎస్ చాట్లపల్లి విద్యార్థులు పొందారు. ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస స్వామి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రశ్న నుంచి జ్ఞానం వస్తుందని అనేక ప్రశ్నలకు సమాధానం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ములుగు బాలరాజు మాట్లాడుతూ, పదవ తరగతి భౌతిక శాస్త్రం పై పట్టు సాధించడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానం పొందిన విద్యార్థులు ఈ నెల 8న జిల్లా స్థాయి టాలెంట్




టెస్ట్ లో పాల్గొనాలని తెలిపారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ సిద్దిపేటలోని టిటిసి భవన్ లో ఎనిమిదవ తారీఖు నాడు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం.పోచయ్య,అనిల్ వాణి, రాధాదేవి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి )

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపోలో విధులు నిర్వహిస్తున్న హయర్ బస్సు డ్రైవర్ కొమటిబండ స్వామి ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న హయార్ బస్సు డ్రైవర్ యూనియన్ సభ్యులు మంగళవారం గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తొటి డ్రైవర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ. పది వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో డ్రైవర్లు నర్సింగరావు హుస్సేన్ ప్రవీణ్ లక్ష్మరెడ్డి ప్రవీణ్ యాదగిరి శేఖర్ లు వున్నారు.



# ఘనంగా పెద్దమ్మ కల్యాణోత్సవం

జగదేవపూర్: ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి)





వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా పెద్దమ్మ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం జగదేవపూర్ మండలం నబినగర్ లో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయంలో గత మూడు రోజులుగా అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించారు. సోమవారం మధ్యాహ్నం వేద పండితుల మధ్య అమ్మవారి కల్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే అమ్మవారికి ఒడిబియ్యం పోసేందుకు ఆసక్తి చూపారు. విగ్రహదాత జగదేవపూర్ మాజీ సర్పంచ్ బుద్ద జ్యోతి మహేందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు జ్యోతి మహేందర్ కు శాలువా కప్పి అమ్మవారి ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు. అలాగే ముదిరాజ్ సంఘం నేతలు బలరాం, పరమేశ్వర్ లు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారికి ఘనంగా బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాలయ్య, కనకయ్య, శేఖర్, రాజు, నర్సింలు, కరుణాకర్, మల్లేశం, భాస్కర్, బాలయ్య, శ్రీను, కార్తీక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ం

# అనారోగ్యంతో వీఆర్ఏ మృతి ఆర్థిక సహాయం అందజేసిన తాసిల్దార్ హరి కిరణ్ కుమార్



చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):

మండల పరిధి రాముని నిపట్ల గ్రామంలోని ఆకుల మల్లయ్య ముదిరాజ్ (70) కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న తాసిల్దార్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల పరుశరాములు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్పి రివ్యూ సమావేశం






**హుస్నాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మెప్మా ఆర్పి రివ్యూ సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. ఈనెల 25 నాటికి ఇచ్చిన లక్ష్యాలను (కొత్త సంఘాల ఏర్పాటు, బ్యాంక్ రుణాల పంపిణీ) పూర్తిచేయాలని కమీషనర్ మల్లికార్జున్ గౌడ్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ డి హన్మంత రెడ్డి, ఏడిఎంసి సంతోషి, టిఎంసి రాజు ముత్యాల, ఆర్పి లు పాల్గొన్నారు.

## ఉత్తమ క్రీడా విద్యార్థులకు క్రీడ దుస్తులు అందజేసిన సీనియర్ గ్రామ వాలీబాల్ క్రీడాకారులు







**రాయపోల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి**
విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి చదువుతోపాటు క్రీడలలో రాణించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని క్రీడలు శారీర దృఢత్వానికి మానసిక ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు నైపుణ్యత పెంపొందుతాయన్నారు. పాఠశాల క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసిన సీనియర్ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, సీనియర్ క్రీడాకారుడు స్వామి, కనకయ్య, నరేష్, ప్రవీణ్, కుమార్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి







**-హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం హుస్నాబాద్ మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అలాగే ఎన్నికల్లో ఒకరికి సర్పంచ్ గా అవకాశం వస్తే మరొకరికి ఎంపీటీసీ గా అవకాశం ఉంటుందని మరొకరికి పార్టీ పదవులలో న్యాయం జరుగుతుంది కాబట్టి అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు. మహ్మదపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, బొల్లి తిరుపతి, కూచనపల్లి గ్రామానికి చెందిన గూల్ల చంద్రమౌళి ఇతరులు వివిధ పార్టీలనుండి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ పిఎస్ టి ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ పరీక్ష





**-బాల్యం నుండే డ్రగ్స్ కు దూరంగా ఉండాలి**
**-హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్**
**-శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి**
**-మండల విద్యాధికారి బండారి మనీలా**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలలోని విద్యార్థులకు సైన్స్ టాలెంట్ పరీక్షను హుస్నాబాద్ మండలంలోని పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ టాలెంట్ పరీక్షలకు రెండు మండలాల్లోని ప్రతి పాఠశాలకు చెందిన 10వ తరగతికి చెందిన 3 మెరిట్ విద్యార్థులు హాజరై ఆన్ లైన్ లో పరీక్షల వ్రాశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుస్నాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ తోట మహేష్, మండల విద్యాధికారిని బండారు మనీలా, అక్కన్నపేట మండల విద్యాధికారి గుగులోతు రంగా మాట్లాడుతూ టాలెంట్ పరీక్షలు విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టేటట్లుగా ఉపయోగపదతాయన్నారు. రెండు మండలాల్లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలాలకు మంచి పేరు తేవాలని ఆశించారు. దేశంలో డ్రగ్స్ మహమ్మారికి విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్ చాక్లెట్లు ఇతర నిషేధిత ముత్తు పానీయాలకు సంబంధించిన పదార్థాలు ఎవరైనా సేవిస్తున్నచో పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు, గైడ్ టీచర్లకు బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లా భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం తయారు చేసిన పదవ తరగతి మెటీరియలను ప్రతి పాఠశాలకు అందజేశారు. అక్కన్నపేట మండలం రుచిత కేజీబీవీ అక్కన్నపేట, స్మిత జెడ్పిహెచ్ఎస్ అంతక పేట, చరణ్ జెడ్పిహెచ్ఎస్, హుస్నాబాద్ మండలం నుండి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు సాత్విక టిఎస్ మోడల్ స్కూల్ హుస్నాబాద్, హాసిని టిఎస్ మోడల్ స్కూల్, విషం జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హుస్నాబాద్ జిల్లా స్థాయికి ఎంపికైనట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భౌతిక రసాయన శాస్త్ర ఫోరం డివిజన్ బాధ్యులు చింతకింది శ్రీనివాస్, మండల బాధ్యులు రత్నాకర్, కండెం శ్రీనివాస్, మహేందర్ , ఆత్మలింగం, తిరుపతి, జనార్దన్ రెడ్డి, సంపత్ రావు, శ్రీనివాస్, శ్రీధర్, రవీందర్, ప్రణవి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం



-బిజెపి యేతర రాష్ట్రాలపై చిన్న చూపేలా
-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు
-కేంద్రంలోని బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై సవతి ప్రేమ
-యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్

తాండూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :-

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కు నిరసనగా మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని ఇందిరాచావ్ వద్ద నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిజెపి యేతర రాష్ట్రాలపై సవతి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎంపీలు 8 మంది ఉన్నప్పటికీ బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేసిన పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులుగా ఇద్దరు ఉన్న కూడ తెలంగాణకు న్యాయం చేయలేదన్నారు.కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలోవికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అనిల్ తాండూర్ మండల్ ప్రెసిడెంట్ సుధాకర్, పెద్దేముల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్,బషీరాబాద్ మండల అధ్యక్షుడు సతీష్,బషీరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్తాఫ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ప్రేమ్,యూత్ కాంగ్రెస్ నాయకులు రవి, రఫీక్, రామకృష్ణ ,ప్రవీణ్,చరణ్,హరీష్ గౌడ్, సునిల్, సుధీర్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.




## బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి యు రమేష్ ఎంపిక !

తాండూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :-



వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిపై తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ సీనియర్ నాయకుడు తాండూరు ప్రాంతానికి చెందిన ఉప్పరి రమేష్ కు ఇచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదివరకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవితో పాటు ప్రస్తుతం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్న రమేష్ కుమార్ బిజెపి పార్టీలో కీలకమైన వ్యక్తిగా పనిచేస్తున్నాడు. దీంతో రాష్ట్ర బిజెపి నేతలు సైతం రమేష్ కుమార్ కు జిల్లా అధ్యక్ష పదవి కట్ట బెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా బిజెపి అధ్యక్ష పదవి రమేష్ కుమార్ కు వరించనున్నట్లు బిజెపి కార్యకర్తల్లో జోష్ కనిపిస్తుంది.

## ఘనంగా రథ సప్తమి వేడుకలు - పోటెత్తిన భక్తులు

యాలాల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి



జగతికి వెలుగులు పంచే సూర్య భగవానుడి పండుగ రథసప్తమి అంగరంగ వైభవంగా జరుగుతోంది. యాలాల మండలం జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేడుకలు కనులపండువగా కొనసాగుతున్నాయి. సప్త వాహనాలపై స్వామివారు భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇందులో భాగంగా వాహనంపై మాడవీధుల్లో స్వామిని ఊరేరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థాన పాలకమండలి విస్తృత ఏర్పాట్లు చేసింది.

# మద్యం సేవించిబైక్, వాహనాలు నడిపిన వారికి జైలు....




మోమిన్ పేట్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి )

వాహనదారులకు హెచ్చరిక... మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు భాగంగా చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని మొత్తం (13) మందిని ఈ రోజు అనగా మంగళవారం 04.02.2025 నాడు వికారాబాద్ %వీశీతీఅఱఅస్త్ర% కోర్టులో హాజరు పరచగా అధిక మోతాదులో రీడింగ్ వచ్చిన 1).హన్మంత్ గోపాల్ తండ్రి రామయ్య గ్రామము చంద్రాయన్ పల్లి, 2). చించల్ పేట్ శ్రీహరి తండ్రి లక్ష్మయ్య గ్రామము మల్లారెడ్డి గూడెం 3). చంద్రశేఖర్ రెడ్డి హైదరాబాద్ ముగ్గురిని తప్ప తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా మరియు ఒక రోజు సాధారణ జైలు శిక్షకై రిమాండ్ విధిస్తూ వికారాబాద్ స్పెషల్ కోర్ట్ ఇంచార్జ్ మెజిస్ట్రేట్ శ్రీమతి %చీ%. ఉమా హారతి శిక్ష విధించినారు అని మోమిన్ పేట పోలీసు ఎస్సై శ్రీ అరవింద్ తెలిపినారు

## అదుపుతప్పి కారు బోల్తా తప్పిన ప్రమాదం.



రాయపోల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి.


అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మండలంలోని కొత్తపల్లి బస్టాండ్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే రాయపోల్ మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన షర్ మహేష్ తన కారులో వరి పొలంలో చల్లడానికి యూరియా,గుళికలు మందులు తీసుకురావడానికి రాయపోల్ కు వచ్చి వాటిని తీసుకొని తిరిగి వెళుతుండగా కొత్తపల్లి బస్టాండ్ సమీపంలో తన పొలం వద్దకు వెళ్లే క్రమంలో అదుపుతప్పి తన పొలంలోనే బోల్తా కొట్టింది. ఈ కారులో నలుగురు ప్రయాణిస్తుండగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

రాయపోల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి





ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వాహనదారులకు తీవ్ర గాయాలైన సంఘటన రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గజ్వేల్ కు చెందిన పిట్ల సాయికిరణ్, మెదక్ జిల్లా శంకరంపేట మండలం చెన్నయి పల్లి గ్రామానికి చెందిన చింత రాజు ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అంకిరెడ్డి పల్లి గ్రామ శివారులో ఎదురెదురుగా అజాగ్రత్తగా, అతివేగంతో వస్తూ బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పిట్ల సాయికిరణ్, చింత రాజు ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులు ఇద్దరిని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# కేంద్ర రైల్వేశాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి

**-నవాండ్గి రైల్వే స్టేషన్ నందు ఎక్స్ ప్రెస్ ఆపుట**



విషయంపై వినతి పత్రం అందించిన శ్రీ శంకర స్వామిజి

బషీరాబాద్ జనవరి 4 ప్రజా జ్యోతి

న్యూఢిల్లీలో మంగళవారం రోజు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వీరన్న సోమన్నను బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన శ్రీ శంకర్ స్వామీజీ మర్యాదపూర్వకంగా కలిసి. బషీరాబాద్ మండల ప్రజల కోరికైన నవాండ్గి రైల్వే స్టేషన్ నందు పలు ఎక్స్‌ప్రెస్ రైల్లు ఆపుట విషయమై కేంద్ర మంత్రికి వినతి పత్రం అందివ్వడం జరిగింది, మంత్రి సానుకూలంగా స్పందించి ఒక రైలు ఖచ్చితంగా ఆగేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు. మిగతా రైళ్ల విషయంలో కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు అన్నారు. ఈ సందర్భంగా లక్ష గృహాలు లక్ష్మీ నిలయాలు కార్యక్రమంలో భాగంగా శ్రీ లక్ష్మీ అమ్మవారి విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రభు స్వర్ణ లింగం మరియు శ్రీ రవి కిరణ్ పాల్గొన్నారు

## మృతురాలి అంత్యక్రియలకు బివిజి ఫౌండేషన్ ఆర్థిక సాయం

తాండూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:-



వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం హన్మపూర్ గ్రామానికి చెందిన బంకుల బుగ్గమ్మ అనే మహిళా అనారోగ్యం కారణంగా మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ తనవంతుగా బివిజి ఫౌండేషన్ తరపున మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్రక్రియలకు ఆర్థిక సహాయం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన లొంక వెంకట్, లొంక రాములు, కృష్ణ, శ్రీనివాస్, బి. రాములు, అంజిలాప్ప, దస్తప్ప, డీలర్ శ్రీనివాస్, అశోక్, యాదప్ప, రాజు, తదితరులు ఉన్నారు.

## మహా కుంభమేళలో పాల్గొన్న బషీరాబాద్ మండల నాయకులు

బషీరాబాద్ జనవరి 4 ప్రజా జ్యోతి



ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళ లో బషీరాబాద్ మండలం సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల శంకర్ రెడ్డి దంపతులు, పట్లోళ్ల వెంకట్ రెడ్డి, తల్లారి పోచప్ప, మంగలి గోవింద్, కోట్ల అంజిల్లప్ప , పట్లోళ్ల వెంకట్ రెడ్డి వీరాభిమాని కుర్వ ఆనంద్ పాల్గొన్నారు. 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాకుంభమేళలో పాల్గొని పుణ్య స్నానం చేయడం పట్ల పలువురు సంతోషించారు.

# జోగిని ఒంటరి మహిళలకు ఆరు గ్యారంటీల్లో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి

**-బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యూడల్ వ్యవస్థ సృష్టించిన జోగిని వ్యవస్థకు బలైపోయిన ఎస్సీ, బిసి మహిళలకు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో జోగిని ఒంటరి మహిళలకు మొదటి, ప్రాధాన్యతగా ఎన్నిక చేసిన అమలు చేయాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సబ్బని లత మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న జోగిని కుటుంబాలకు గ్రామాల వారీగా ప్రత్యేకంగా గుర్తించి ప్రతి జోగిని కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో జోగిని కుటుంబ సభ్యులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని,విద్య అర్హత లేని కుటుంబానికి స్వయం ఉపాధి కోసం జోగిని మహిళల కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కింద 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.గతంలో జోగిని మహిళలకు ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన విధంగా,మిగిలి పోయిన వారికి మూడెకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, రేషన్ కార్డు లేని కుటుంబానికి తక్షణమే మంజూరు చేసి కుటుంబానికి 35 కిలోల బియ్యం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జోగిని వ్యవస్థ నిర్మూలనకు నియమించిన జస్టిస్ రఘునాథ్ రావు ఏక సభ్య కమీషన్ సిఫార్సులను అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా,డివిజన్ నాయకులు విమల,ప్రమీల,శంకర్,బోజమ్మలతోపాటు నంది పేట,బీంగల్,కమ్మర్ పల్లి, ,మోర్తాడ్,బాల్కొండ,డొంకేశ్వర్, ఆర్మూర్ మండలాల నుండి జోగిని ఒంటరి మహిళలు హాజరయ్యారు.

# దేశానికి క్యాన్సర్ పెను సవాలుగా మారింది

**-ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



సర్వేకల్ క్యాన్సర్ దేశానికి ముఖ్యమైన ప్రజారోగ్య సవాలుగా మారనున్నదని,దీనిని నివారించడానికి ప్రభుత్వం ,సామాజిక సేవా కార్యకర్తలు,కృషి చేయాలని ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా దాస్ నగర్ లోని మహిళ రెసిడెన్షియల్ కాలేజ్ లో మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ , తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన క్యాన్సర్ అవేర్నెస్ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్యాన్సర్ నివారణ కు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని,మందుల ధరలను నియంత్రించాలని,అప్పుడే నానాటికి పెరుగుతున్న క్యాన్సర్ ను అరికట్టవచ్చు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ తాను క్యాన్సర్ని జయించానని,ముందుగా గుర్తించి క్యాన్సర్ని అరికట్టవచ్చని ఆయన అన్నారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ ప్రమాదకరంగా మారాయని వాటిని ముందుగా గుర్తించి నివారించుకోవచ్చని,ప్రభుత్వం ఉచితంగా క్యాన్సర్ వ్యాక్సినేషన్ మహిళలకు అందించాలని ఆయన కోరారు. మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి మాట్లాడుతూ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఇందూరు క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో అనేక క్యాంపులు నిర్వహించామని,విద్యార్థులు అయిన మీరు గ్రామాలలో మీ తల్లిదండ్రులకు,సమాజానికి క్యాన్సర్ ప్రమాదాన్ని గురించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ నందు ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు కే రామ్మోహన్రావు ,మదన్మోహన్,ఈవిల్ నారాయణ,అద్దంకి ఉషాన్,కళాశాల సిబ్బంది,అత్యధికంగా విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ మీట్- 2025 జిల్లాకు 26 పతకాలు



**-పతకాలు సాధించిన పోలీసులను అభినందించిన ఇంచార్జి కమిషనర్ సింధూశర్మ**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:





తెలంగాణ రాష్ట్ర 3 వ పోలీస్ స్పోర్ట్స్అండ్ గేమ్స్ మీట్- 2025 కరీంనగర్ లో జరిగింది. పోలీస్ మీట్ లో బాసర జోన్-2 తరపున నిజామాబాద్ క్రీడాకారులు సత్తా చాటడం జరిగింది. వివిధ రంగాలలో 61 మంది క్రీడాకారులు పాల్గొని 26 పతకాలు సాధించారు. క్రీడాకారులను నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ అభినందించినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.సీ.పీ (అడ్మిన్) జి.బస్వారెడ్డి,అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) కె. రామ్ చందర్ రావ్ ,స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీనివాసరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు హెచ్ .సతీష్(అడ్మిన్) ,యు. తిరుపతి (ఎంటిఓ) కె. శ్రీనివాస్ (వెల్ఫేర్),శేఖర్ క్రీడాకారులు కలరు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్







**ఎడపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్, ఫిబ్రవరి 04 : శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి వేర్వేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.

ఎడపల్లి పీ.హెచ్.సీ తనిఖీ

అంతకుముందు కలెక్టర్ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏ.ఎన్.సీ పరీక్షలు చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# లిటిల్ స్కాలర్ హై స్కూల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ








**-ప్రపంచ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం**

**-పద్మపాణి స్వచ్ఛంద సంస్థ కామారెడ్డి**

రామారెడ్డి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)

పద్మపాణి స్వచ్ఛంద సంస్థ, కామారెడ్డి లిటిల్ స్కాలర్ హై స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం,ర్యాలీ లిటిల్ స్కాలర్ హై స్కూల్ నుండి నిజాంసాగర్ రోడ్ నుండి జీవదన్ స్కూల్ నుండి లిటిల్ స్కాలర్ స్కూల్ వరకు నిర్వహించడం జరిగింది. కామారెడ్డి లో పద్మపాణి స్వచ్ఛంద సంస్థ మరియు లిటిల్ స్కాలర్ స్కూల్ సంయుక్తంగా ప్రపంచ క్యాన్సర్ పైన అవగాహన, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 04 ఈ య్నెక్క ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని అన్ని దేశాల్లో జరుపుకోవడం సందర్భంగార్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది క్యాన్సర్ తో చిన్న పిల్లలు, పెద్ద వాళ్ళు కుడా బాధపడుతున్నారు.క్యాన్సర్ లక్షణాలు బరువు తగ్గడం,జ్వరం, అలసట, శరీరంలో మార్పులు, రక్తస్రావం జరగడం శరీరంలో ఏదైనా భాగం గట్టిగా మారిపోవడం క్యాన్సర్ లక్షణాలను మొదట గుర్తించి పరీక్షలు చేసుకుని మొదటి దశలోనే చికిత్స చేసుకోవడం అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మపాని సొసైటీ డైరెక్టర్, స్వర్ణలత, కోఆర్డినేటర్ వినాయక్, గౌతమి, గోపాల్, వినోద్ స్కూల్, యాజమాన్యం పున్న రాజేశ్వర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తి వివరాల గుర్తింపు

యాలాల్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి

సోమవారం మండల పరిధిలోని కోకట్ కాగ్న నదిలో అనుమానాస్పదంగా మరణించిన వ్యక్తిని కోనేటి శ్రీనివాస్(40) తాండూరు పట్టణంలోని సాయిపూర్ నివాసిగా నివాసిగా పోలీసులు గుర్తించారు. సోమవారం మృతుని కుటుంబ సభ్యులు తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచిన శ్రీనివాస్ మృతదేహాన్ని గుర్తించారు. జనవరి 31 తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లిన శ్రీనివాస్ తిరిగి రాకపోవడంతో అతని జాడ కోసం చుట్టుపక్కల బంధువుల దగ్గర వెదకడం జరిగిందని వారు తెలిపారు. మద్యం అలవాటు ఉన్న శ్రీనివాస్ కాగ్న నది దగ్గరికి వచ్చి ఈత రాకపోవడంతో నీటిలో పడి మరణించి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తల్లి సక్కుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కళ్యాపూర్ లో ఘనంగా రథసప్తమి వేడుకలు.





రెంజల్, ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండల కేంద్రంలోని కళ్యాపూర్ గ్రామంలో మంగళవారం రోజున రథసప్తమి పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గత 40 సంవత్సరల నుండి రథ సప్తమి రోజున ప్రతి ఏటా శ్రీవారి కల్యాణ మహోత్సవం జరుపుతామని అలాగే ఈ మహోత్సవానికి పక్క గ్రామాల నుండి కూడా భక్తులు తరలివస్తారని వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఇక్కడనిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగరాజు, మోహన్,శంకర్, బాలయ్య, రవి,మోహన్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం

**– మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ దప్పు రామస్వామి**

**– మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాలియ్య మాదిగ**

**చేవెళ్ల ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** మాదిగ జర్నలిస్టుల ఐక్యతకై,వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ దప్పు రామస్వామి, మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాలియ్య మాదిగ అన్నారు. సోమవారం ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీ హైదరాబాద్ మహానగరం జరుప తలపెట్టిన లక్ష డప్పులు– వెయ్యి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జీపిఆర్ గార్డెన్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు.సీనియర్ జర్నలిస్ట్ బుచ్చన్న అధ్యక్షతన జర్నలిస్టుల సన్నాహక సమావేశానికి దప్పు రామస్వామి,లాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైనదని,మాదిగ జాతి భవిష్యత్తుకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో చేపట్టిన లక్ష డప్పులు వేయి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనకు డప్పులతో తరలి రావాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు.30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఏ బి సి డి ల వర్గీకరణ కొరకు ఎంతోమంది అమర వీరులు తమ కుటుంబాలను తమ జీవితాలను లెక్కచేయకుండా, ఏబిసిడి వర్గీకరణ అయితే నా జాతి బాగుపడుతుందని వారి జీవితాలను త్యాగం చేసి అమరులయ్యారని తెలిపారు. పాలకులకు ఎన్నికలు వచ్చినప్పుడు ఎమ్మార్పీఎస్ ను ఒక యంత్రాంగా వాడుకొని ఓట్లు వేయించుకొని మాదిగలను బానిసలుగా చూస్తున్నారే తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సుముకత చూపడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎస్సీల ఏబిసిడిల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జులై 7న ఎమ్మార్పీఎస్ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు నిండిన సందర్భంలో ఏ బి సి డి ల వర్గీకరణ కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలు విజయానికి ఎంతో దూరం లేదని అన్నారు. మన డప్పు, మన పాట ద్వారా ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోసి, నడక నేర్పి ఎన్నో విజయాలు సాధించామన్నారు. 50 ఏళ్లుగా ఏకపక్షంగా రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్న మాలలు ఎస్సీ వర్గీకర ణను వ్యతిరేకిస్తున్నారని, వారికి మనమంతా సంఘటితమై పోరాటం చేసి మన హక్కులను సాధించుకోవాలని, మన పోరాటానికి కలంతోడై కదలి రావాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, సీనియర్ జర్నలిస్టులు చంద్రశేఖర్, రాజు,శ్రీధర్, మహేష్, రమేష్, నరసింహ, నవీన్, సంజీవ, శేఖర్, శ్రీను, అనిల్, విజయ్, రాములు, రామస్వామి, సందీప్, లోకరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ సిద్ధి యోగ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** దేశ సనాతన ఋషి సంపద సూర్య నమస్కారాలు అని సంక్షేమ సిద్ధి యోగ జిల్లా అధ్యక్షుడు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి పెద్ది మనోహర్, రన్నర్స్ అసోషియేషన్ ప్రతినిధి కత్తుల బాపు రెడ్డి అన్నారు. రథ సప్తమి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో సంక్షేమ సిద్ధి యోగ ప్రతినిధి బొజ్జ అశోక్ ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య భగవానుని నామాలను ఉచ్చరిస్తూ సూర్య నమస్కారాల సాధన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు యోగ సాధన చేసి ఆరోగ్యంగా జీవించాలన్నారు. సూర్య నమస్కారాల సాధన చేయడం వల్ల దయ నందన జీవితం ఉల్లాసంగా ఉంటుందన్నారు. ప్రపంచానికి యోగ విద్యను భారత దేశ ఋషులు పరిచయం చేశారన్నారు. ఆహార విధానాల్లో మార్పులు చోటు చేసుకోవడం వల్ల వ్యాధుల బారిన పడుతున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కరమైన ఆహార విధానాలను అవలంబిస్తూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సిద్ధి యోగ ప్రతినిధులు ఎలిగేటి కృష్ణమూర్తి, జూలూరి రవికుమార్, కాపర్తి రాములు, పోతుల రాజు, కడవేర్గు రమేశ్, శ్రీనివాస్, సురేశ్, బద్ద భాస్కర్, బిక్షపతి, దూస శివ, దేవేందర్ గౌడ్, సురేందర్ రెడ్డి, సూరం పద్మజ, రోజారమణి, శారద, లావణ్య రెడ్డి, జిల్ల వనజ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా చెన్నకేశవస్వామి రథోత్సవం



**–వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**

**–గోవింద నామస్మరణతో మార్మోగిన గంగాపురం**



**జడ్చర్ల : ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గ్రామములో లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా కొనసాగుతున్నాయి. మంగళవారం రథసప్తమి సందర్భంగా చెన్నకేశవస్వామి రథోత్సవం(పెద్దతేరు) నిర్వహించారు. స్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తు లు వేలాదిగా తరలివచ్చి దాసంగాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు తాము కోరుకున్న కోర్కెలు తీరడంతో స్వామివారికి కోడెలను, వివిధ రకాల కానుకలు సమర్పించారు. నిర్వాహకులు ఆలయ ఆవరణలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా సాయంత్రం పెద్దతేరును పూ లు, విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించా రు. పెద్దతేరు సందర్భంగా ముందుగా రాత్రి తేరు వద్ద వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య హోమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు గోవిందా.. గోవిందా అంటూ రథాన్ని ముందుకు లాగడంతో ఆ ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. రథోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అయితే బుధవారం శకటోత్సవం (బండ్లు తిరుగుట)నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దీప్తిరెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ సమీపంలో వివిధ రకాల దుకాణాలు వెలిశాయి. తినుబండారాలు, చిన్నపిల్లలకు సంబంధించిన ఆటవస్తువులు, గాజులు, మిఠాయిల దుకాణాలు, రంగులరాట్నాల వద్ద పిల్లలు, మహిళల సందడి కనిపించింది. ఈ రథోత్సవం సందర్భంగా ఆలయాన్ని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ దర్శించి పూజలు నిర్వహించారు రథోత్సవంలో ఆలయ ఈవో దీప్తి రెడ్డి దేవాలయ పాలక మండలి చైర్మన్ జనార్ధన్ రెడ్డి సభ్యులు రామచంద్రయ్య యాదవ్ భీమస్వామి శంకర్ మాచర్ల శేఖర్ శ్రీనివాస్ రెడ్డి చిన్నయ్య యాదవ్ మల్లికార్జున్ యాదవ్ చుక్క శ్రీనివాసులు రఘు రెడ్డి గిరి ప్రసాద్ యాదవ్ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం ముదిరాజ్ ను పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలి

**–సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో జైహింద్ గౌడ్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అని నినాదం చేసి లాఠీ దెబ్బలు తిని కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అని సర్దార్ సర్వాయి పాపన్న సినిమా హీరో జైహింద్ గౌడ్ తెలిపారు. ఉచిత విద్య, వైద్యం, న్యాయం, ఉపాధి కల్పనయే లక్ష్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి శ్రీశైలం పోటీ చేస్తున్నారన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో పోటీ చేస్తున్న శ్రీశైలం ముదిరాజ్ కు అంబేద్కర్ ఐడియాలజీ మిషన్, బి సి ఎఫ్ సంఘాలు మద్దతు ప్రకటించారు. అనంతరం ప్రచార వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ఉద్యోగాన్ని వదులుకున్న శ్రీశైలం కు ఒక నోటు, ఒక ఓటు ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఒక పేద బిడ్డకు 90000 92669 నంబర్ కు ఫోన్ పే గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం చేయాలని, అలాగే పట్టభద్రుల ఓటర్లందరూ శ్రీశైలం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు చిన్న రాములు, లింగస్వామి, లింగమూర్తి గౌడ్ పలువురు పాల్గొన్నారు.